ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 02-08- 2026 | సంపుటి: 17, సంచిక: 120, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

తెలంగాణ రైజింగ్-2047లో
భాగస్వామ్యం అవ్వండి

ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టి కృషితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి
సీఎస్ఆర్ ద్వారా కీలక పాత్ర పోషించాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపు
'సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఆగస్టు 1 (ప్రజాకలం) :

కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ), హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న '50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'తెలంగాణ రైజింగ్-2047' అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని,

తరువాయి 2వ పేజీలో...

రైతులకు సాగునీరే అందించడమే
ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
గోదావరి జలాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నాం
మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని ఎన్డీఎస్ఏ సూచించింది
ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి,ఆగస్టు 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,అందుకు గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత,ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారని,1959లో కడెం ప్రాజెక్టుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

పునర్విభజన బిల్లు ఓడించాలి

తమిళనాడు ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమన్న రాహుల్‌గాంధీ

రాష్ట్రాల హక్కులను హరించే కుట్రగా అభివర్ణన
డీసీసీ అధ్యక్షుల కార్యశాలలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్షనేత
నీట్ బాధిత విద్యార్థులు, తల్లిదండ్రులతో రాహుల్‌గాంధీ భేటీ

చెన్నై, ఆగస్టు 01:

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఓడించాలని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఈ బిల్లు కేవలం రాజకీయ అంశం కాదని, తమిళనాడు ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర హక్కులకు సంబంధించిన కీలక సమస్య అని ఆయన పేర్కొన్నారు. చెన్నై సమీపంలోని మామల్లపురంలో శనివారం నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల కార్యశాలలో రాహుల్‌గాంధీ పాల్గొని పార్టీ నేతలు, కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ.. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో తమిళనాడు ప్రజల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల నుంచి అధికారాన్ని, రాజకీయ హక్కులను హరించే కుట్రలో భాగంగానే ఈ ప్రతిపాదనలు ఉన్నాయని విమర్శించారు. దేశంలో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్య హక్కులు కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పునర్విభజన బిల్లును వ్యతిరేకించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం చెన్నై విమానాశ్రయంలో రాహుల్‌గాంధీ నీట్ పరీక్ష బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలుసుకున్నారు. నీట్ పరీక్షల నిర్వహణ, ప్రశ్నపత్రం లీకేజీ వంటి అంశాల వల్ల తాము తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యామని విద్యార్థులు ఆయనకు వివరించారు. భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను రాహుల్‌గాంధీ సానుభూతితో విని, వారి ఇబ్బందులను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజనతో పాటు విద్యార్థుల సమస్యలపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. తమిళనాడులో రాహుల్‌గాంధీ పర్యటన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ధరణి అక్రమాలపై
ఉక్కుపాదం

అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 1 (ప్రజాకలం) :

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు.

తరువాయి 2వ పేజీలో...

అనుమతులు లేవు...
అంతస్తులు ఉన్నాయి..!

విద్యానగర్‌లో అక్రమ భవనాలు - గిరిజన చట్టాలకు రక్షణ కరువు

నోటీసులకే పరిమితం - చర్యలు మాత్రం శూన్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 01 (ప్రజా కలం న్యూస్)

ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పేరుతో శృతి మించుతున్న ఆగడాలు. అనుమతులు లేకుండానే అడ్డగోలుగా బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో బహుళ అంతస్తులు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. ఈ నిర్మాణాలన్నీ చింతలచెరువు ఆయకట్టు పరిధి,బఫర్ జోన్‌లో నిర్మిస్తుండటంతో భారీ వర్షాలకు వాననీరు పల్లపు ప్రాంతానికి వెళ్లడం ప్రశ్నార్థకంగా మారింది.ఫలితంగా విద్యానగర్ కాలనీ నీట మునిగే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల రాకపోకలకు నరకయాతన తప్పడం లేదు.చెరువు నీటి సామర్థ్యం పెరిగినప్పుడు నీటిని తరలించేందుకు అధికారులు ఏర్పాటు చేసిన పెద్ద తూములు ఆక్రమణలకు గురై డ్రైనేజీ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. దీంతో వాననీరు పల్లపు ప్రాంతాలకు వెళ్లేందుకు దారి లేక విద్యానగర్ ప్రధాన రోడ్డుపైనే నిలిచిపోతోంది. అధికారులు వచ్చి పరిశీలించడం తప్ప వాననీటిని మళ్లించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం లేదు.

బఫర్ జోన్‌లో అక్రమ అంతస్తుల నిర్మాణం

ఇప్పటికే వర్షాకాలంలో అతలాకుతలమవుతున్న విద్యానగర్ కాలనీ పంచాయతీకి వాననీటితో పెనుగండం ఏర్పడే ప్రమాదం ఉంది.రోడ్డుకు ఇరువైపులా పేకమేడలను తలపిస్తూ అనుమతి లేకుండానే 1/70,1/59, పీసా చట్టాలను కఠినంగా ఉన్నప్పటికీ బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు.ఈ ప్రాంతంలో అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ అతిపెద్ద భవనాల నిర్మాణాలు

తరువాయి 2వ పేజీలో...

భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి
కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం

2

కలం కౌంటర్

చివరి ఆయకట్టు వరకు
సాగునీరు అందజేస్తాం

కట్ట పై గల చెట్ల తొలగింపుకు రూ. 5లక్షలు మంజూరు
తూమును రిపేరు చేయించి, మత్తటి వెడల్పు కు కృషి
స్థంభంపల్లి చెరువు పరిశీలనలో మంత్రి లక్ష్మన్ కుమార్ వెల్లడి

వెల్గటూర్, ఆగస్టు 1, ప్రజాకలం ప్రతినిధి:

ధర్మపురి నియోజక వర్గం వ్యవసాయ ఆధారిత నియోజక వర్గమని, ఇక్కడ తొంబై శాతం ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని

తరువాయి 2వ పేజీలో...

తెలంగాణ రైజింగ్-2047లో

భాగస్వామ్యం అవ్వండి

మొదటి పేజీ తరువాయి...

సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా... ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా... అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం... పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ రంగం భాగస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎస్ఆర్ ద్వారా సమాజంలో మార్పు తెచ్చే కార్యక్రమాల అమలుకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రతి దశలోనూ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భాగస్వామిగా, సహాయకారిగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ఏఐ, డేటా గవర్నెన్స్, సైబర్ భద్రత వంటి అంశాలు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో కంపెనీ సెక్రటరీలు... కేవలం కంప్లయన్స్ నిపుణులుగా కాకుండా స్ట్రాటజిక్ బోర్డ్ అడ్వైజర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కేవలం లాభార్జనే కాకుండా... సస్టైనబుల్, ఎథికల్ వ్యాపార వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కాన్స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(సీడీఎక్స్)కు నాలెడ్జ్ పార్ట్ నర్ గా ఉండేందుకు ముందుకొచ్చిన ' ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఐసీఎస్ఐ ప్రతినిధులు మహదేవ్ తిరునగరి, ఎం.దామోదరన్, శిల్పా, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజులోనే రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆన్లైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం (31/07/2026) ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ ఠ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. ప్రతీ రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

అనుమతులు లేవు... అంతస్తులు ఉన్నాయి..!

మొదటి పేజీ తరువాయి...

రోజురోజుకు వేగం పుంజుకుంటున్నాయి. ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నా పంచాయతీ యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదు.

"మేము కడుతూ ఉంటాం.. మీరు చూస్తూ ఉండండి"

సవాల్ విసురుతున్న బడా బాబులు

అధికారుల ఆదేశాలు, ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనలు తమకు కొత్తేమీ కాదని బడా బాబులు సవాల్ విసురుతున్నారు. "అనుమతులు లేకున్నా దర్జాగా కడుతాం.అంటూ పంచాయతీ చట్టాలను అతిక్రమించి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు.

అధికారుల్లారా.. ఇకనైనా మొద్దు నిద్ర వీడండి

అనుమతి లేని భవనాలు విద్యానగర్ కాలనీలో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నా అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదు. బహుళ అంతస్తుల నిర్మాణాలను నిలిపివేయాలని పంచాయతీ,నీటిపారుదల శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా కేవలం నోటీసులు ఇవ్వడంతోనే సరిపెడుతున్నారు.గుట్టు చప్పుడు కాకుండా అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ అక్రమ కట్టడాల వల్ల ఏదైనా పెను ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనసంబంధిత శాఖల అధికారులు స్పందించి అనుమతి లేని కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందజేస్తాం

మొదటి పేజీ తరువాయి...

స్థంభంపల్లి గ్రామ పరిధిలో గల పెద్ద చెరువును అయన పరిశీలించారు. అనంతరం మంత్రి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ స్థంభంపల్లి చెరువు కట్టకు, తూము వద్ద గతంలో రంధ్రం పడగ అప్పుడు ఇసుక సంచులువేసి కట్ట ప్రమాదంకు గురి కాకుండ తాత్కాలిక మరమ్మతులు చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో అదే చోట తూమును పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, భవిష్యత్తులో ఎంత వరద వచ్చిన కట్టకు ఎటువంటి ప్రమాదం ఉండకుండా మత్తటిని పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. కట్టపై గల తుమ్మ చెట్లను తొలగించేందుకోసం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేయించారు. చెట్లను తొలగించిన తర్వాత కట్ట పరిస్థితిని పరిశీలించి దాని మరమ్మత్తుకు అవసరమైన ప్రణాళికలను పంపించాలని అధికారులకు సూచించారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ధర్మపురినియోజకవర్గంలోని రైతుల అవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు. బీర్పూర్ మండలంలో గల రోళ్ళ వాగు ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారని పేర్కొన్నారు. అక్కపల్లి లిఫ్ట్ ఏర్పాటు విషయంలో చేయాల్సిన పనులు కాగితాలకే పరిమితం అయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటిని దశల వారీగా పూర్తి చేయాలనె లక్ష్యంతొ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పలుమార్లు వివరించినట్లు తెలిపారు. బీర్పూర్ మండలంలో గల రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి, 27 వరకు నీటిని ఎత్తిపోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగండ్ల గంగరాజం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, వార్డు సభ్యులు వుంజలి లక్ష్మిపవన్ కుమార్, పోడేటి లక్ష్మిరాజయ్య, చింతల లక్ష్మి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాష శ్రీధర్, తహసిల్దార్ శేఖర్, ఇరిగేషన్ డిఈ చక్రునాయక్, నాయకులు హరి ప్రశాంత్,సప్ప లింగయ్య, పాకల్ల నరేష్, చెంబర్తి కొమురయ్య, గొంటి కిరీటి, మెరుగు మురళి గౌడ్, గుండాటి సందీప్ రెడ్డి, గుమ్మల వెంకటేష్, పూదరి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరే అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

2004 జూలై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తుండగా,గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయని విమర్శించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని,ఈ ప్రాజెక్టుకు దివంగత శ్రీపాదరావు పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ అప్పటి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండేదని,ఇక్కడి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ పలు కారణాల వల్ల సాధ్యపడలేదన్నారు.జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని లిఖితపూర్వకంగా సూచించిందని తెలిపారు.ఇటీవల జరిగిన సాంకేతిక సమావేశంలో కేంద్ర జల సంఘం ఎన్‌డీఎస్ఏ అధికారులు కూడా నిపుణుల కమిటీ సూచనల మేరకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు.డీపీఆర్ ప్రకారం షీట్‌పైల్ ఫౌండేషన్ నిర్మించాల్సి ఉండగా స్కాంట్ పైల్ ఫౌండేషన్ నిర్మించారని,మూడు బ్యారేజీల పునాదుల నాణ్యతపై నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు.గత రెండు నెలలుగా ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం,అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనల మేరకు మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు గంట గంటకు నీటిని ఎత్తిపోస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగం పై రూ. 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు,భీమా, కోయిల్‌సాగర్,పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని విమర్శించారు.ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, గత 34 నెలలుగా కాళేశ్వరం మూడు బ్యారేజీల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా ఎత్తిపోకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి 340 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించామని,150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.80 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు తెలిపారు.

ఎన్‌డీఎస్ఏ నిబంధనలపై రాజకీయాలు సరికాదు

శ్రీరాంసాగర్,కడెం,ఎల్లంపల్లి ప్రాజెక్టులను సందర్శించి ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ప్రకృతి అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండుతున్నాయని,రైతులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తోందన్నారు.కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి ఎన్‌డీఎస్ఏ అనుమతించలేదని,దీనిపై అనవసర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు నీటి తరలింపు పనులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని, మిడ్ మానేరు, ఫ్లడ్ ఫ్లో కాలువ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించబడినవేనని పేర్కొన్నారు.

ఎత్తిపోతల పేరుతో ప్రజాధనం లూటీ

-కార్మిక శాఖ మంత్రి వివేక్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాసిరకంగా నిర్మించడంతోనే దెబ్బతిన్నాయని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురుత్వాకర్షణ ద్వారా నీరు వచ్చే అవకాశమున్నప్పటికీ భారీ ఎత్తిపోతల ద్వారా వేల కోట్ల రూపాయల విద్యుత్ వ్యయం జరిగేలా ప్రాజెక్టు రూపొందించారని విమర్శించారు.నీటిపారుదల రంగంలో తుగ్లక్ నిర్ణయాలతో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్,గడ్డం వినోద్ కుమార్,వెడ్మ బొజ్జు,మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్లలో పూర్తి స్థాయి

డిజిటలీకరణకు చర్యలు

అక్రమాలకు తావులేకుండా మార్కెటింగ్ శాఖను పారదర్శకంగా తీర్చిదిద్దాలి

అభివృద్ధి పనులన్నీ నిర్దేశించుకొన్న లక్ష్యం వరకు పూర్తి చేయాలి

అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు 3 నెలల్లో పూర్తి చేయాలి

అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 1 : రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖను లక్ష్యం సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు వేగంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ పనితీరు, అభివృద్ధి పనులు, డిజిటలీకరణ, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ఇంజినీరింగ్ పనులు, మార్కెట్ యార్డులలో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, ప్రత్యేక బృందాల తనిఖీలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ ప్రక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి మార్కెట్ కమిటీలో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ-ఎగ్జిట్ వ్యవస్థలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై అనుసంధానం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లో కూడా అమలు చేసి, ప్రతి వాహనం ప్రవేశం, నిష్క్రమణ, తూకం, లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోదయ్యేలా అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఐటీ విభాగానికి సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఏడు ప్రత్యేక తనిఖీ బృందాలు ఈ వారం నిర్వహించిన తనిఖీలపై వచ్చే సోమవారం లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదికల ఆధారంగా మార్కెటింగ్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ బృందాల పనితీరుకు వారంవారీ టైమ్‌బౌండ్ వ్యవస్థ అమలు చేయాలని స్పష్టం చేశారు. రానున్న పత్తి కొనుగోలు సీజన్‌కు ముందుగానే సమగ్ర సన్నద్ధత అవసరమని పేర్కొన్న మంత్రి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాల్లో విజిలెన్స్ విభాగం గుర్తించిన లోపాలను దృష్టిలో ఉంచుకొని, గతంలో జరిగిన అక్రమాలకు ఎటువంటి అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధర ప్రయోజనం పూర్తిగా రైతులకే అందేలా చర్యలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా కొనుగోలు చేసే ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, లిఫ్టర్లు వంటి పరికరాలను కొనుగోలు చేసే ముందు సాంకేతిక పరీక్షలు నిర్వహించి, అధికారులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆయా పరికరాలు నిజంగా అవసరమైన జిల్లాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, ఉపయోగం లేకుండా పరికరాలు కొనుగోలు చేసి మూలన పడేస్తే సంబంధిత కార్యదర్శి, జిల్లా మార్కెటింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్కెటింగ్ శాఖలో కొనసాగుతున్న ఇంజినీరింగ్ పనులన్నింటికీ స్పష్టమైన గడువులు నిర్ధారించి, ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శాఖలో ఇంజినీరింగ్ సిబ్బంది కొరత వల్ల పనులు ఆలస్యం అయితే, అవసరమైతే ఆ పనులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు అప్పగించి వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీసీకి సూచించారు. శాఖకు కేటాయించిన ఇంజినీర్లు విధులకు హాజరుకాకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించాలని ఆదేశం చారు. ప్రతి పనికి టైమ్‌బౌండ్ కార్యాచరణ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.మార్కెట్ యార్డుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఇతర సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని శాఖ కార్యదర్శిని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేయడాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. వచ్చే నెలలోగా అన్ని మార్కెట్ కమిటీల నుంచి ఫీజిబిలిటీ నివేదికలు సేకరించి, సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి, నవంబర్ నాటికి అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశం చారు. కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణానికి సంబంధించి ఏజెన్సీ తయారుచేసిన డిజైన్లను వచ్చే వారంలోగా ఖరారు చేసి, ముఖ్యమంత్రి గారి అనుమతి తో వచ్చే నెలలో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెటింగ్ శాఖలో ఇంజినీరింగ్, పరిపాలన విభాగాల్లో ఎక్కడ సిబ్బంది కొరత ఉందో వెంటనే గుర్తించి, అదనపు పోస్టుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని భర్తీ చేసి, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మంత్రి చేపడుతున్న చర్యలను రైతు నాయకులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు సకాలంలో అందుబాటులో ఉండేలా కంపెనీలను ఆదేశించాలని, అవసరమైన ఎరువులు, ఇతర వ్యవసాయ సామగ్రిని ఆయిల్ పామ్ కంపెనీల ద్వారా తక్కువ ధరలకు సరఫరా చేయాలని కోరారు. అలాగే ఆయిల్ పామ్ తోటలలో విద్యుత్ వైర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి మండలంలో కనీసం ఒక ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆయిల్ పామ్ రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, కార్మికుల కొరతను అధిగమించేందుకు యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించాలని, కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు.

రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

క్యూర్ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు

ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఫైనల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు.

భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ ఠ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఆర్‌డీడీ విచారణ

- ఇంటి నిర్మాణ అనుమతుల వ్యవహారంపై రికార్డుల పరిశీలన
- ఫిర్యాదుదారుల వాంగ్మూలాల నమోదు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్ట్ 01(ప్రజా కలం)

మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణ అనుమతి ఇప్పిస్తామని చెప్పి టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్రప్రసాద్ డబ్బులు తీసుకున్నారనే ఆరోపణల

నేపథ్యంలో వరంగల్ ప్రాంతీయ సంచాలకుడు (ఆర్‌డీడీ) బి. వందనం శనివారం మున్సిపల్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత నిర్మాణ అనుమతి ఫైళ్లు, దరఖాస్తులు, అధికారిక రికార్డులను పరిశీలించిన ఆర్‌జేడీ, అనుమతుల జారీ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సంబంధిత సిబ్బంది నుంచి వివరణలు తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా, ఫిర్యాదు చేసిన వ్యక్తుల వాంగ్మూలాలను నమోదు చేసి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలిస్తున్నారు. విచారణలో సేకరించిన సమాచారాన్ని సమగ్ర నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిసింది. నివేదికలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా బాధితురాలు లావణ్య ఇంటిని పరిశీలించి, ఆమె ఆరోపణలు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఏమైనప్పటికీ ఈ ఘటన మెట్‌పల్లి పట్టణంలో చర్చనీయాంశంగా మారగా, విచారణ ఫలితంపై స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టీపీటీఎఫ్ చలో హైదరాబాద్ మహాధర్నాకు తరలివెళ్లిన మెట్‌పల్లి ఉపాధ్యాయులు

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం)

విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీటీఎఫ్) పిలుపునిచ్చిన "చలో హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీపీఎస్ రద్దు, జీవో 317 సమస్యల పరిష్కారం, సర్వీస్ రూల్స్ అమలు, ఆరు డీఏల విడుదల, పీఆర్‌సీ ప్రకటన వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే మహాధర్నా చేపట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు అందే శివప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రేమ్ కుమార్, భాగ్యలక్ష్మి, రాగల్ల మహేష్ కుమార్, అంకతి లింగారెడ్డి, చిటికేసి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- రాయికల్ మండలం వీవో భవనం, అంగన్‌వాడీ కేంద్రం , కల్వర్ట్ నిర్మాణ పనులను లను తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల ప్రతినిధి ఆగస్ట్ 01 (ప్రజాకలం) జిల్లాలోని పలు అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం, రాజా నగర్ లోని కల్వర్ట్, వీరాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఆగష్టు 31 లోగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ - రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం)

జిల్లాలోని ప్రజలకు ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని, ఆసుపత్రి లో అటెండెన్స్ బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వర్షాకాలం వ్యాధుల పట్ల డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలన్నారు.

డాక్టర్లను పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న మంచినీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు నాణ్యతమైన వంట సామాగ్రి మంచి భోజనం అందించాలి ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఆస్పత్రి కోఆర్డినేషన్ అధికారి డాక్టర్ రామ కృష్ణ , ఎమ్మార్వో, ఎంపిడివో, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరం

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ – పాఠశాల తరగతి గదుల తనిఖీ

విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

రాయికల్ మండలం ఉప్పుమడుగ కాసుర్భా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం)

పాఠశాలలోని విద్యార్థులు ఉన్నత స్థాయి అభివృద్ధికి విద్య ఎంతో అవరమనీ తెలిపారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగ గ్రామంలోని కస్తూర్భా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, లేదా అనే విషయాన్ని పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి ఆగష్టు 31 లోగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డి.ఈ.వో. కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ విప్ విజయరమణారావు

పెద్దపల్లి,ఆగస్టు 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సేవలను కొనసాగిస్తూ,ఆధునిక పరికరాలు, మందులు మరియు నర్సింగ్ సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 36 వారాలు దాటిన గర్భిణులను చేర్చుకుని సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలని, రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించడంతో పాటు ప్రతి ఉద్యోగి గుర్తింపు కార్డు

ధరించాలని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రి పరిశుభ్రత,తాగునీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షించాలని,డీఈఐసీ సేవలను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్, డీఎంహెచ్ఓ డాక్టర్ వై.పవిత్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్,ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్,సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వ్యవస్థను బలోపేతం కోసం ప్రత్యేక నిధులు

- సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఆగస్టు 01 ప్రజాకలం ప్రతినిధి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కటాయిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో 11 కేవీ, 33 కెవి విద్యుత్ తీగల మార్చడం కోసం 74 లక్షల రూపాయలు మంజూరు కాగా శనివారం అధికారులతో కలిసి విద్యుత్ తీగలను మార్చే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుపరచడం కోసం సుమారు నాలుగు కోట్లు మంజూరు చేయగా అందులో గొల్లపల్లి మండలానికి 2.3 కోట్లు నిధులు కేటాయించామని గ్రామాల్లో విద్యుత్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన రూ. 25,63,500 విలువగల చెక్కులను మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలను పది లక్షల రూపాయల వరకు పెంచామని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం, డివిజనల్ ఇంజనీర్ గంగారాం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వరుణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్ కుమార్, తహసీల్దార్ మజీద్, ఎంపిడిఓ రవీందర్ రావు, ముస్కా నిశాంత్ రెడ్డి,పురపాటి రాజి రెడ్డి ,రాపల్లి గంగన్న,వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగ్గసాగర్‌లో డాక్టర్ అంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- రోగులకు పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 01:((ప్రజా కలం);మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాని, ఉపసర్పంచ్ లక్ష్మి, చిన్నయ్య, కలిగిట రవి, గంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఆత్మీయంగా సేవలందిస్తూ, జన్మదిన వేడుకలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

మెట్‌పల్లిలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలి : సీడీపీఓ పద్మ

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా మెట్‌పల్లి పట్టణ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బేయర్వాబా మిషన్ ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడుతూ, బిడ్డ జన్మించిన గంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు తొలి టీకా వంటివని, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. తల్లులు బిడ్డకు సరైన విధంగా పాలివ్వడం, ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, ఈ కాలంలో నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని వివరించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏష్షిబా, సూపర్వైజర్ ప్రతిభ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, లక్ష్మి, నజీమా, వనజ, సుమతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహేష్

- డీఎస్పీ రాములు చేతుల మీదుగా ఘన సత్కారం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం) జగిత్యాల జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏనుగుల మహేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా శనివారం మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు మహేష్‌ను తన కార్యాలయంలో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మెట్‌పల్లి పోలీస్ అధికారులు, సిబ్బంది మహేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మహేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రమాదవశాత్తు మృతిచెందిన మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం) మెట్‌పల్లి మున్సిపాలిటీలో కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న కాంపెల్లి పోచయ్య (57) శనివారం ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతిచెందారు. ఈ విషాద ఘటనతో ఆయన కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. మరణించిన పోచయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, ఆయన భార్య లక్ష్మికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మిక సంఘం తరఫున తోటి కార్మికులు మరో రూ. 10,000 ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన నాయకులు, కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ జవాన్ ముజీబ్, నరేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, అనిల్, యు. శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం

సమర్థనీయమేనా?

రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక సమాజంలో వీధి నిరసన న్యాయసమ్మతమేనా? ఎన్నికలలో పోటీచేయడానికే ప్రాధాన్యమివ్వడం కాకుండా శాంతియుత, ప్రజాస్వామిక ప్రతిఘటనే ప్రతిపక్షాల పురోగతికి సరైన మార్గమని నేను ఇదే కాలమ్‌లో చేసిన వాదనకు ప్రతిస్పందనగా పలువురు నాకు ఆ ప్రశ్న వేశారు. భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్, దర్బారీ మీడియా యాంకర్-ఇన్-చీఫ్, అధికార పార్టీని సమర్థించే విద్యావేత్తలు నా వాదనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ వాదన ప్రజాస్వామ్య వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని, జాతి-వ్యతిరేకమని తప్పుపట్టారు. అసాధారణంగా జరిగిన యువజనుల నిరసన పాలక పార్టీ వర్గాలకు కలిగించిన నిరుత్సాహం నుంచే ఆ విమర్శలు వచ్చాయనేది స్పష్టం. ప్రజల్లో ప్రగాఢంగా ఉన్న భయసంకోచాలకు తెరదించిన అపూర్వ ప్రజా నిరసన అది. నా వాదనపై వచ్చిన విమర్శల్లో నిజాయితీ లోపించింది. విమర్శకులు చాలా తెలివిగా, తమకు అనుకూలంగా నా వాదనలోని 'శాంతియుత, ప్రజాస్వామిక' అనే పదబంధాన్ని విస్మరించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి, మత సామరస్యాన్ని దెబ్బతీసిన రథయాత్రతో అధికారానికి వచ్చినవారు, న్యాయ, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించినవారు వ్యవస్థలను గౌరవించడం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించారు. రిజర్వేషన్లను వ్యతిరేకించినవారు, సామాజిక న్యాయ భావననే అంగీకరించనివారు స్వతంత్ర భారతదేశంలో పౌర శాసనోల్లంఘనకు వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన వాదనలను ఉటంకిస్తున్నారు. వాళ్ల విమర్శలు ఇలా ఉన్నాయి: ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక సమస్యను, ఎన్నికైన ప్రజాప్రతినిధులను విస్మరించి, రాజ్యాంగ సంస్థలను ఉపేక్షించి, వీధి నిరసన ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజలను సమీకరించడం సమర్థనీయమేనా? సమస్యలు, వివాదాలను పరిష్కరించుకునేందుకు రాజ్యాంగ సంస్థలను గౌరవించవలసిన అవసరం లేదా? వీధి నిరసనలు అంటే మూకస్వామ్యాన్ని స్వాగతించడం కాదా? మూకస్వామ్యం ప్రబలమయితే నిర్ణయాలు సహేతుకంగా తీసుకోవడం ఎలా సాధ్యమవుతుంది? మూకస్వామ్యం అరాచకానికి దారితీసి రాజ్యాంగబద్ధ పాలనను అసాధ్యం చేయదా? ఇది సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సుకు ఎలా దోహదం చేస్తుంది? ఈ ప్రశ్నలు నిరపాయకరమైనవిగా కనిపిస్తున్నాయి. అయితే వాటిలో లోపాలు ఉన్నాయి. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు సక్రమంగా పనిచేస్తాయనే సునిశ్చిత విశ్వాసంతోనే ఆ ప్రశ్నలు వేయడం జరిగింది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు, వ్యవస్థలు సక్రమంగా ఉంటాయనేది ఒక మిథ్య. సమీకృతమైన ప్రజలు ఉన్మాద హంతక మూకలు కారు. ఒక ఉమ్మడి లక్ష్యంతో అనియతంగా సమావేశమైన జన బాహుళ్యమది. అలిఖిత నైతిక నియమావళి వారి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. దీనిని మరింత వివరంగా చూద్దాం. ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రారంభంకాక ముందు లేదా వాటి తొలిదశలో ప్రజా సమూహాలు అందరికీ ఆమోదయోగ్యమైన, అప్పటికే సంప్రదాయపరంగా ఉన్న హక్కులను, పద్ధతులను అనుసరించేవని చరిత్రకారులు వివరించారు. 18వ శతాబ్దిలో ఇంగ్లాండ్‌లోని పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అప్పటి ప్రజలు లాభాపేక్షలేని 'నైతిక ఆర్థిక వ్యవస్థ'ను (మోరల్ ఎకానమీ) కోరుకున్నారని ఈపీ థాంప్సన్ వివరించారు. సమష్టి శ్రేయస్సుకు భంగం కలగని రీతిలో ప్రజలు తమ ఆర్థిక, సామాజిక జీవితంలో వ్యవహరించేవారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, పాలనలో ప్రజల భాగస్వామ్యం అన్న భావనను ఉదారవాద ప్రజాస్వామ్యం కొత్తగా ఆవిష్కరించలేదు. సుదీర్ఘకాలంగా ఆచరణలో ఉన్న అసెంబ్లీలు, పిటిషన్లు, ప్రజాసమూహాల ఉమ్మడి నిరసన మొదలైన పద్ధతులను ఆధునిక ప్రజాస్వామ్యాలే వ్యవస్థీకృతం చేశాయి. అందువల్ల, ప్రజాప్రతిఘటన లేదా 'కలహశీల రాజకీయాల'ను ఆధునిక ప్రజాస్వామ్యాలు రూపుమాపలేవు. ప్రజాస్వామ్యం పనిచేసే తీరుతెన్నులలో అవి అంతర్భాగాలు. జవాబుదారీతనంతో కూడిన క్రమబద్ధమైన ప్రజాస్వామిక ఆచరణతో పాటు క్రమపద్ధతిలో లేని సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణ కూడా పనిచేసే ప్రజాస్వామ్య సజీవ లక్షణం. నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, ధర్నాలు, బాయ్‌కాట్‌లు, శాసనోల్లంఘన మొదలైన అనియత పద్ధతుల రూపేణా తమ డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు సామాన్య పౌరులు ప్రయత్నిస్తుంటారు. ప్రజా ఉద్యమాలు ప్రజాస్వామిక వైఫల్యానికి చిహ్నాలు కావని పశ్చిమ యూరోప్‌లో గత అయిదు శతాబ్దాల కాలంలో సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణను నిశితంగా అధ్యయనం చేసిన చార్లెస్ టిల్లీ అనే చరిత్రకారుడు అభిప్రాయపడ్డారు. ప్రజాఉద్యమాలు వాస్తవానికి ప్రజాస్వామిక పాలన పరిణామ క్రమంలో ఉద్భవించినవేనని ఆయన అన్నారు. అవి వ్యవస్థ పట్ల శత్రుపూర్వకమైనవి కావు. ప్రజా నిరసనలు తరచూ వ్యవస్థాగత సంస్కరణలకు దారితీస్తాయి. వ్యవస్థల సానుకూల ప్రతిస్పందన ప్రజలు మరింతగా సంఘటితమయ్యేందుకు ఉద్దీపన అవుతుందని చార్లెస్ టిల్లీ నిర్ధారించారు. గ్లోబల్ సౌత్ (ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా) ప్రజాస్వామిక వ్యవస్థల్లో ప్రజాసమీకరణల ప్రత్యేక పాత్రను గుర్తించడం చాలా ముఖ్యం. 20వ శతాబ్దంలో వలసపాలన నుంచి విముక్తమైన చాలా దేశాలు ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని అనుసరించాయి. అయితే చాలా దేశాలలో ఆ పాలనా పద్ధతులు ప్రభావశీలంగా అమలయేందుకు అవసరమైన సంస్థాగత ప్రాతిపదికలు బలహీనమైనవి. భారత్ లాంటి ప్రజాస్వామిక సమాజంలో ప్రజా ఉద్యమాలు, నిరసనలు సంస్థాగత లోపాలు, లొసుగులను అధిగమించేందుకు దోహదం చేస్తున్నాయి. భారత్‌లో పెద్ద ఎత్తున ప్రజ్వరిల్లే ప్రజా నిరసనలు సంస్థాగత వైఫల్యాలకు అత్యవసర ప్రతిస్పందనలు కావని, భారత ప్రజాస్వామ్య తార్కికతలో అవి అంతర్భాగాలని దీపేశ్ చక్రవర్తి అన్నారు. సమస్యల పరిష్కారానికి రాజ్య వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకు మూకుమ్మడి నిరసనలు అనేవి ప్రభావశీలంగా పనిచేస్తున్నాయి, సందేహం లేదు. అసమానతల సమాజంలో ప్రజా నిరసనలు ప్రజాస్వామ్య పరిపుష్టికి తోడ్పడతాయని, అవి ప్రజాస్వామ్యానికి ప్రతికూలతలు కావని భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలలో ప్రజా ఉద్యమాలను తులనాత్మకంగా అధ్యయనం చేసిన పాట్రిక్ హెల్లర్ అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన యువజనుల నిరసన అసాధారణ నేపథ్యాన్ని మనం అంగీకరించాలి. వర్తమాన భారతదేశం సాధారణంగా పనిచేస్తున్న ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామిక జవాబుదారీతనం, ప్రతిస్పందనాత్మక స్వభావం కనిపించని కాలమిది. అవధులు లేని సంపూర్ణ అధికారాలకు పాలకులు ఆరాటపడుతున్నారు. తమ విధానాలపై ప్రజల అభిప్రాయాలను అలక్ష్యం చేస్తున్నారు. ప్రధాన స్రవంతి మీడియా ప్రభుత్వానికి పూర్తి విధేయత చూపుతోంది. పాలనపై విమర్శలకు ప్రాధాన్యమివ్వడం లేదు. అలాగే రాజ్యాంగబద్ధ సంస్థలూ అధికారపక్షం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. అవి అంతకంతకూ స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్నాయి. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు స్వేచ్ఛ కొరవడుతోంది. ప్రతిపక్షాలను రూపు మాపేందుకు రాజ్యాధికారాలు దుర్వినియోగమవుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్నాయి కానీ, అవి ఇంకెంత మాత్రం ప్రజల సంకల్పానికి తార్కాణాలుగా లేవు. ఎన్నికల బరిలోకి దిగిన అన్ని పక్షాలకు సమానావకాశాలు లభించడం లేదు. న్యాయవ్యవస్థ రాజ్యాంగ నిబంధనలను అమలు పరచలేకపోతోంది. అధికారపక్షం ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ రాజ్యాంగ ప్రమాణాలను పాటించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో వీధులలో ప్రజలను సమీకరించి, నిరసన తెలపడమే ప్రజా ఆకాంక్షలను వ్యక్తం చేసేందుకు లభ్యమవుతున్న ఏకైక మార్గం. వీధి నిరసనలు న్యాయబద్ధమైనవి, ప్రజాస్వామ్యయుతమైనవి, సమర్థనీయమైనవి. జంతర్ మంతర్ వద్ద యువజనుల ధర్నా అందుకొక పరిపూర్ణ దృష్టాంతం. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు శాంతియుత నిరసన మార్గాన్ని ఎంచుకున్నందుకు ఆ యువజనులకు మనం కృతజ్ఞతలు చెప్పాలి. వారి నిరసన వ్యవస్థపై తిరుగుబాటు కాదు. ప్రజాస్వామిక రాజకీయాలలో విశ్వాసాన్ని అది పునరుజ్జీవింపజేసింది. ఆ యువ ఉద్యమకారులు ప్రజాస్వామ్యానికి హాని చేయలేదు. ప్రజాస్వామ్యాన్ని వారు పునరుద్ధరించారు.

అరుతడి పంటల లో తీసుకోవలసిన సస్యరక్షణ నివారణ చర్యలు

ఎండపల్లి, ఆగస్టు 01 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట రైతు వేదిక పరిధిలో పలు గ్రామాల రైతులకు వివిధ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు ఇప్పుడు వేయ వలసిన ఆరుతడి పంటలు ఈ శనివారం రోజున ఎండపల్లి మండలం లో కొత్తపేట, రాజారాంపల్లి, పాతగుడుర్, సూరారం మొదలగు గ్రామల లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కో-ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ విజయ్ భాస్కర్ వరి, ప్రత్తి, పసుపు, అనుములూ, కూర గాయలు, మొక్కజొన్న విత్తిన పొలాల లో క్షేత్ర సందర్శనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయా పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు మరియు పొలం లో నిలి చిన నీటిని తీసివేయాలని చెప్పారు. వరి నాట్లు వేసే టప్పుడు కాలిబాటలు నిర్వహణ తో పాటు, ముదిరిన మొక్కల పై భాగాన్ని కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదల మరియు చీడపీడల నియంత్రణ సాధ్యమవు తుందని వివరించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించగ, వాటి నివారణ కు ఏసిఫేట్ 1.5 గ్రాముల క్లోరోపైరిఫాస్ 2.0 మీ. లీ. మందులను వేపనూనె 5 మి.లీ. తో 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఎమోమెక్టిన్ బెంజోట్ 0.4 గ్రాము మందును 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి మరియు లింగాకర్షక బుట్టల ను ఒక ఎకరాకు10 బుట్టలను పెట్టాలని రైతులకు చెప్పారు. వర్షాల వలన పడినవి కావున రైతులు ఆరుతడి, చిరుధాన్యాలు, కంది, ఆయిల్ పామ్ మరియు కూరగాయ పంటలు కూడా విత్తాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేశ్, వ్యవసాయ విస్తరణ అధికారినీ కళ్యాడపు మౌనిక, లావణ్య, గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, గోపాల్, రామారావు, మల్లా రెడ్డి, శంకరయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మృతురాలి కుమారుడికి ప్రమాద భీమా చెక్కును అందించిన తహసీల్దార్

గొల్లపల్లి ఆగస్టు 01 ప్రజాకలం ప్రతినిధి : గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి బ్యాంక్ లో ఖాతా దారురాలలైనా రెడపాక లచ్చవ్వ ఇటీవల ప్రమాదశవత్తు మరణించగా వారికి సేవింగ్ ఖాతాలో ప్రమాద భీమా కలిగి ఉన్నందున వారి కుమారుడు రెడపాక రాజేందర్ కు శనివారం 2 లక్షల ప్రమాద భీమా చెక్కును బ్యాంకు అధికారులు తహసీల్దార్ మజీద్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నేరెళ్ళ మునీందర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలను సంవత్సరానికి 10.50/□అందిస్తున్నామని బ్యాంక్ ఏటీఎంలో 24 గంటలు నగదును ఉంచి ప్రజల అవసరాలు తీరుస్తున్నామని తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాల పై గ్రాముకు అత్యధికంగా 8600 రూపాయలతో రుణాలను అందిస్తున్నామని అన్నారు. వినియోగదారుల సేవ కేంద్రాల ద్వారా బ్యాంకు సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లుహో తెలిపారు. సేవింగ్ తెరిచే వారికి జిరాక్స్, ఫోటోలను బ్యాంకులో ఉచితంగా అందించి సేవింగ్ ఖాతాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధి రుణాలను, కిసాన్ వికాస్ పత్రాలను, పోస్టాఫీస్ డిపాజిట్ల పై కేవలం 0.83 పైసలకు 10/ పి ఏహో రేటుకు రుణాసౌకర్యాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలోహో జూనియర్ ఆఫీసర్ బిల్లకూరి విజయ్ కుమార్,ముండ్ల చంద్రశేఖర్, క్లర్క్ చెవినేని మహేష్ తదితరులు పాల్గొన్నారు

కొరుట్ల-మధాపూర్ ఎక్స్ రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జికి ప్రతిపాదనలు

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషితో రూ.17 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదిక

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం) నియోజకవర్గంలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కీలక చర్యలు చేపట్టారు. కొరుట్ల-మధాపూర్ (కల్లూరు-సర్పరాజ్ పూర్) ఎక్స్ రోడ్డులో కిలోమీటర్ 6/4-6 వద్ద ఉన్న వెంటెడ్ కాజ్‌వేపై వరద నీరు ప్రవహించడం వల్ల ప్రతి ఏటా ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో అక్కడ హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసి, సుమారు రూ.17 కోట్ల అంచనా వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ప్రతిపాదన లు పంపారు. ఈ లేఖలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన విజ్ఞప్తిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఈ మార్గం జాతీయ రహదారి-63ను కొరుట్ల-రాయికల్ (కల్లూరు-సర్పారాజ్ పూర్) రహదారితో అనుసంధానించే కీలక రహదారి కావడంతో, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో కూడా రాకపోకలు అంతరాయం లేకుండా కొనసాగడంతో పాటు రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కొరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే పరిపాలనా అనుమతులు లభించి పనులు ప్రారంభమవు తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జఫర్‌గడ్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- రెండోసారి అధ్యక్షుడిగా మామిడాల పూర్ణచందర్‌కు బాధ్యతలు

- సేవా కార్యక్రమాలే లక్ష్యమని ప్రతినిధుల ప్రతిజ్ఞ

ఆగస్టు 01 ప్రజా కలం ప్రతినిధి: (జనగాం /జఫర్ ఘడ్) జనగాం జిల్లా జఫర్ ఘడ్ లయన్స్ క్లబ్ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సాయంత్రం ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన రెండో ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ పీడీజీ జాన్ బన్నీ మాట్లాడుతూ, "మానవసేవే మాధవసేవ" అనే స్ఫూర్తితో సభ్యులంతా సమిష్టిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 2026-27 కార్యవర్గం సమన్వయంతో ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యవర్గంలో అధ్యక్షుడిగా మామిడాల పూర్ణచందర్, కార్యదర్శిగా అంచూరి యుగంధర్, ఖజానాదారుగా మెరుగు బాలరాజు, ప్రథమ ఉపాధ్యక్షుడిగా రేవూరి రమేష్, ద్వితీయ ఉపాధ్యక్షుడిగా మంచాల ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనకు వరుసగా రెండోసారి అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన క్లబ్ సభ్యులందరికీ మామిడాల పూర్ణచందర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలనే ధ్యేయంగా పెట్టుకొని ఈ ఏడాది మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఇన్‌స్టాలేషన్ చైర్మన్‌గా దాంశెట్టి సోమేశ్వర్, కో-చైర్మన్‌గా కర్క నరసింహారెడ్డి, మాస్టర్ చైర్మన్‌గా అదిలాపురం మదన్‌మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్ చొప్పరి సోమయ్య (డీసీటీ), లయన్ డ్యూటీ వెంకటసుబ్బయ్య (ఆర్‌సీ), లయన్ గాజుల రఘు (జెడ్‌సీ), డాక్టర్ మల్లికార్జున్‌తో పాటు క్లబ్ సభ్యులు, ప్రతినిధులు పాల్గొని రెండో ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెద్ది కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళి

-కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ డా. కడియం కావ్య ఓదార్పు

ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి: (నర్సంపేట)

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

శనివారం నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాసేవలో అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

వెల్గటూర్, ఆగస్టు 1, ప్రజాకలం ప్రతినిధి :

వెల్గటూర్ మండలంలోని, జగదేవ్ పేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులకు కానిస్టేబుల్ బచ్చల రాజేష్ శనివారం క్రీడా దుస్తులను పంపిని చెశారు. కాగా వాటి విలువ రూ. 10వేలు ఉంటుంది. రాజేష్ గతంలో కూడా ఇక్కడ గల పాఠశాలకు ఎన్నో విధాలుగా ఆర్థిక సహాయం అందజేసినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉప సర్పంచ్ కొర్రి గంగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బచ్చల స్వామి, సుమన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో తల్లులకు అవగాహన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం ఆగస్టు 01(ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం.అమ్మక్కపేట అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు సూపర్వైజర్ శోభారాణి. మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలి తల్లిపాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి తల్లులకు అవగాహన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామ పంచాయితీ సెక్రెటరీ సరిత ఏఎన్ఎం రాజమణి అనిలా. ఆశ వర్కర్లు వనిత రేణుక అంగన్వాడి టీచర్ నవనీత రామలక్ష్మి పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

సమ్మె కు దూరం..విధుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లు

మల్లాపూర్ ఆగస్టు 01 (ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలంలో ఏపీఓలు, టీఏలు, ఈసీలు చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ విధుల్లోనే కొనసాగుతూ, తమకు అప్పగించిన పనులను యథావిధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇటీవల వి.బి.జి. రామ్‌జీ సైట్‌లో తమ లాగిన్‌లను మార్చడంతో విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత లాగిన్‌లను పునరుద్ధరించి తమకే కేటాయించాలని కోరుతూ ఎంపీవో మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు భాగస్వాములు కారని, తమ సేవలను నిరంతరం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు.

వినతిపత్రం అందజేసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, దినేష్, రాకేష్, రాజన్న, సురేష్, కార్తీక్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి కోనేరులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 01(ప్రజా కలం):

పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన కాంపల్లి పోశయ్య (57) అనే వ్యక్తి, శనివారం ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, పోశయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో మెట్‌పల్లిలోని కాశీబాగ్ కోనేరు వద్ద కాలుజారి నీటిలో పడటంతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు కాంపల్లి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెట్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.

గంగనాల ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని వినతి..

మల్లాపూర్, ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి):టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి ఆధ్వర్యం లో పోచంపాడు సందర్శనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులను కలిసి గంగనాల ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. గంగనాల ప్రాజెక్టు పరిధిలోని వేములకుర్తి,యామాపూర్,ఫకీర్ కొండాపూర్, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం, శ్రీరాంపూర్, కొత్త ధాంరాజ్‌పల్లి, పాత ధాంరాజ్‌పల్లి, వాల్గొండ గ్రామాల రైతులకు సాగునీరు అందేలా ప్రత్యేక తూము (పైప్‌లైన్) ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతిపై సానుకూలంగా స్పందిస్తూ, రైతుల సమస్యను పరిశీలించి త్వరలోనే ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మొగిలిపేట మాజీ వి.డి.ఏ చైర్మన్ మహబూబ్,యూత్ కాంగ్రెస్‌నాయకులు సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

- మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్

మల్లాపూర్, ఆగస్టు 01 (ప్రజా కలం ప్రతినిధి): మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నీరు నిల్వ ఉన్న నీటి తొట్టెలను బోర్లించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి వడపోసిన నీటిని తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్, కొంపల్లి రాకేష్, భూక్య శేఖర్, అల్లె లత, కదుర్క లక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యురాళ్లు, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న వ్యాపారికి సన్మానం..

మల్లాపూర్ ఆగస్టు 01 (ప్రజా కలం ప్రతినిధి) పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అందించి నిజాయితీ చాటుకున్న కిరాణా వ్యాపారి సంతోష్‌ను సామాజిక కార్యకర్త

ఏనుగు వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన తోట పెద్ద రాజరెడ్డి మల్లాపూర్ మండల కేంద్రంలోని సంతోష్ కిరాణా దుకాణంలో శుక్రవారం 10 గ్రాముల బంగారాన్ని పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన దుకాణ యజమాని సంతోష్ ఎలాంటి ఆశ లేకుండా ఆ బంగారాన్ని పెద్ద రాజరెడ్డికి తిరిగి అందించారు. వ్యాపారంలో నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన సంతోష్‌ను అభినందిస్తూ మల్లాపూర్‌కు చెందిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అఫైజర్ ఉపాధ్యక్షులు తిప్పర్తి రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కోనారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.2.25 కోట్ల మంజూరు

– చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
– తక్షణమే అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం

ఆగస్టు 01 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మండల కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోనారెడ్డి చెరువు అభివృద్ధికి రూ. 2.25 కోట్ల నిధులు మంజూరైనట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు తెలిపారు. శనివారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి చెరువును పరిశీలించిన ఆయన, చెరువులో ప్రస్తుతం ఉన్న నీటిని రైతులకు సమర్థవంతంగా అందించే అంశంపై అధికారులతో కట్టపై నిలబడి చర్చించారు. చెరువులోని నీటిని సంరక్షించడం, తూముల భద్రతను కాపాడేందుకు స్థానికంగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నీటి వనరులను శాశ్వతంగా పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి కోనారెడ్డి చెరువును మరింత పటిష్టంగా అభివృద్ధి చేసేందుకు రూ. 2 కోట్ల 25 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మంజూరైన నిధులతో వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి, జిల్లా అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, రాష్ట్ర ఎస్సీ విభాగం నాయకుడు మన్నె బాబురావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్‌కన్నా, పలువురు సర్పంచులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణ,ఆరోగ్య కార్యక్రమాల అమలులో సూపర్వైజర్లు కీలకం - డాక్టర్ అప్పయ్య

హనుమకొండ ఆగస్టు 1 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ జిల్లాలోని పీ హెచ్ సీలలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,హెల్త్ ఎక్సటెన్షన్ అధికారులు,పబ్లిక్ హెల్త్ నర్సులు,హెల్త్ సూపర్వైజర్లు మరియు హెల్త్ అసిస్టెంట్ లతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో పిఎచ్సీ ల వారీగా సీజనల్ వ్యాధుల నియంత్రణ లో భాగంగా తీసుకుంటున్న చర్యలు, వైద్యశిబిరములు,టీబీ, మాతా శిశు సంక్షేమం,అసంక్రమిత వ్యాధుల గురించి సమీక్షించారు. డీ యం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. సూపర్వైజర్లు తమ పరిధిలో ఏ ఎన్ యం లు,ఆశాల పనితీరును పర్యవేక్షిస్తూనే వారికి క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను,సమస్యలను పరిష్కరించడం లో వారికి సహాయం అందించాలని, ఎప్పటికప్పుడు ప్రోగ్రామ్ ల వారీగా వారి నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో,ఆన్లైన్ రిపోర్టుల తయారీలో అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఇంటింటి సర్వే లో ఆరోగ్య సమస్యలను గుర్తించడం తో పాటుగా అవగాహన కలిగించాలన్నారు. మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారిని అందరినీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు .అలాగే గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పీ వి వాక్సిన్ బాలికలకు తప్పకుండా ఇప్పించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ లు మలేరియా,డెంగ్యూ నియంత్రణ చర్యల్లో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అడిషనల్ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ మదన్మోహన్ రావు 2025 మరియు 2026 లో మలేరియా కేసులు నమోదు కాలేదని,2025 లో 191 డెంగ్యు కేసులు నమోదు కాగా 2026 లో 21 నమోదయ్యాయని తెలిపారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రజిత మాతాశిశు సంక్షేమ కార్యక్రమశీను సమ్మీక్షిస్తూ మొదటి 3 నెలల్లోనే 100 శాతం నమోదు చేయాలని,హై రిస్క్ గర్భిణి లను గుర్తించి ఫాలోఅప్ సేవలందించాలని,ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవానికి ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ ఏ శ్రీకృష్ణ రావు ఇమ్యునైజేషన్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి టీబీ ముక్త్ భారత్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోల రాజేష్ డెమో అశోక్ రెడ్డి,స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి సంబంధిత అంశాలను సమీక్షించారు.

సమ సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

పోచంపల్లిలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ విస్తృత స్థాయి సమావేశం
గ్రామాల వారీగా నూతన కమిటీల ఏర్పాటుకు పిలుపు
యువతను ఉద్యమంలోకి తీసుకురావాలని జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ సూచన

ఆగష్టు 01 ప్రజాకలం ప్రతినిధి: (పోచంపల్లి)

మత దురహంకారం, కుల వివక్షత, సామాజిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యమని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. పోచంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటాల ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించడమే కాకుండా పేద, అణగారిన వర్గాల సంక్షేమానికి అనేక ఉద్యమాలు చేపట్టిన ఘనత ఎమ్మార్పీఎస్‌కు దక్కిందన్నారు. దేశంలో కుల వ్యవస్థ కారణంగా అణగారిన వర్గాలు వివక్షకు గురై పేదరికంలోనే మిగిలిపోయాయని, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల కమిటీలు రద్దయిన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను పునర్వ్యవస్థీకరించాలని, విద్యార్థులు, యువతను ఉద్యమంలోకి తీసుకువచ్చి శక్తివంతమైన సామాజిక శక్తిగా తీర్చిదిద్దాలని

పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాల సాధన, పీడిత వర్గాల విముక్తి కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ ఇటికల దేవేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, పాముకుంట్ల బసవయ్య మాదిగ, పోతగల శ్రీనివాస్ మాదిగ, ఎడ్ల లింగస్వామి మాదిగ, పెద్దల చక్రపాణి మాదిగ, ఎల్లస్వామి మాదిగ, కౌన్సిలర్ యాకరా నరసింహారావు మాదిగ, కుక్క స్వామి మాదిగ, బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెరుకు వెంకటేష్ మాదిగ, మీసాల గణేష్ మాదిగ, రమేష్ మాదిగ, భాస్కర్ మాదిగ, నరసింహ మాదిగ, సుధాకర్ మాదిగ, రవి మాదిగ, కుక్క కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఫలాలను మాదిగ యువత వినియోగించుకోవాలి

మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం
ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి. మహనీయుల వారసత్వాన్ని ముందుకు నడపాలి
అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియను చేపట్టాలి
నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన సైన్యంగా తయారుచేసేందుకు ఉద్యమ శ్రేణులు శ్రమించాలి
ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ, హనుమకొండ జిల్లా ఇంచార్జి ఎంఎస్పి జాతీయ నేత

ఆగస్టు 1 ఐనవోలు : (ప్రజాకలం ప్రతినిధి)

మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని ఎం ఆర్ పి. ఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ మరియు జిల్లా కో ఇన్చార్జ్ తడుగుల విజయ్ మాదిగ అన్నారు. ఐనవోలు మండల కేంద్రంలో ఎం. ఆర్. పి. ఎస్ ఎమ్మెస్పి మరియు అనుబంధ విభాగాల జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల ఇన్చార్జ్ బరిగల ఏలియా మాదిగ సభ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ మాట్లాడుతూ... ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. రాజకీయ చైతన్యాన్ని స్పృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఎం. ఆర్. పి. ఎస్. మరియు అన్ని అనుబంధ విభాగాల కమిటీలు రద్దు ఐనా సందర్భంగా నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుబంధ విభగాలను సంస్థగతంగా పునరనిర్మాణం చేసుకొని శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్ర స్థాయిలో శ్రమించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాల సాధనకి, పీడిత వర్గాల విముక్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ కార్యాచరన విజయవంతం కోసం నాయకులందరు పనిచేయాలని, నూతన కమిటీలు, అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని బలంగా తయారు కావాలని అందుకు శ్రేణులు గ్రామాలకు తరలాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి సురేందర్ మాదిగ ఎమ్మెస్ పి మాజీ జిల్లా అధ్యక్షులు ,గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,బొక్కల నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శ ఎమ్మెస్పి మండల కో ఇన్చార్జి ఇసురం బాబు, జిల్లా నాయకులు మరుపట్ల దేవదాస్ బరిగెల ఆరోగ్యం చింత ఏలియా చంద్రమౌళి దప్పు రమేష్ బొక్కల అనిల్ జలగం ఎల్ల కుమార్ సింగారం స్వామి వికలాంగుల అధ్యక్షులు మల్లేష్ ప్రవీణ్ నందనం అధ్యక్షులు కార్యదర్శి యాకర యాదగిరి బర్ల బలరాం దోమకొండ రమేష్ బర్ల యాదగిరి, ఐనవోలు గ్రామ అధ్యక్షులు మొలుగురీ సంజీవ గరిమెళ్ళ పెళ్లి అధ్యక్షులు గబ్బెట కుమారస్వామి పున్నేలు కందిక కట్టయ్య పంతిని గద్దల బాబు ముంజ నాగరాజునరసింహులగూడెం అధ్యక్షులు శివకుమార్. తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక విద్యార్థి ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

-40 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, సైన్స్ లాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా కలం ఆగస్టు 1 (గద్వాల ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం లోని మల్దకల్ మండల కేంద్రంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 40 లక్షల వ్యయంతో నిర్మాణమైన అదనపు తరగతి గది, సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు.

ఎమ్మెల్యే కి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అదనపు తరగతి గదులను సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి చే విద్యార్థులకు దాత సైకిల్ పంపిణీ త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. పాఠశాల అభివృద్ధి లో భాగంగా తరగతి గదులను ప్లాస్టింగ్ కోసం సింగల్ విండో ఛైర్మెన్ తిమ్మారెడ్డి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం లో మల్దకల్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులు మండల టాపర్ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతం నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వం చదువుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలు చదివితే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాల దీటుగా ఉపాధ్యాయులు అందించడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక విద్యార్థులు గల రాష్ట్రంలోని నాలుగు పాఠశాలలు మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గద్వాల లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ బాలుర ఉన్నంత పాఠశాల ప్రభుత్వ అభ్యున్నత పాఠశాల ధరూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకోవడం జరుగుతుంది ఇక్కడ చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విష విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలలో అత్యున్నత స్థానాలలో ఉన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ చదువుకొని నేడు ఎమ్మెల్యేగా ఉన్నాను. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాల చదివించాలి. ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్యను అందజేయడం జరుగుతుంది. అని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లే చదువుకోవడం అవసరం లేకుండా గద్వాలలోని మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా త్వరలో ఎంబీఏ కాలేజీ కూడా మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేస్తా అదే విధంగా కె. టి దొడ్డి మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూలు మంజూరు కావడం జరిగింది పనులు కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు. మీరు కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలుతీసుకురావాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మెన్ రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు సర్పంచ్, సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు అజయ్ వెంకటన్న, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్, మధునాయకి, యాకోబ్, నర్సింహులు రాముడు, రాజు, తిమ్మరాజు, పరశురాముడు, ప్రవీణ్, తిమ్మప్ప, మహేష్, బద్రి, నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షంతో గోడ కూలి దున్న పోతు మృతి

ఎండపల్లి, ఆగస్టు 01 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా, ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో పోడేటి శ్రీనివాస్ కి చెందిన దున్న పోతు (సుమారు రెండున్నర సంవత్సరాలు) దున్న పోతు బుధవారం రోజున ఉదయం 9:30 గంటలకు కురిసిన వర్షం తో గోడకూలి ఒక దున్న పోతు మృతి చెందిన ఘటనచోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే ఎండపల్లి మండల పశు వైద్య సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథ మిక విచారణ చేయడం జరిగింది. దున్నపోతు సుమారు మార్కెట్ విలువ 15 వేల రూపాయలు ఉంటుందని ఎండపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ బూర మనోజ్ కుమార్ తెలిపారు.

పాత్‌ఫైండర్ హై స్కూల్‌లో హెడ్ బాయ్ - హెడ్ గర్ల్ మాక్ ఎన్నిక

ఆగస్టు 1 ఐనవోలు (ప్రజాకలం ప్రతినిధి)ఐనవోలు గ్రామంలోని పాత్‌ఫైండర్ హై స్కూల్ లో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు మరియు బాధ్యతాయుత పౌరసత్వ భావన పెంపొందించేందుకు హెడ్ బాయ్ హెడ్ గర్ల్ మాక్ ఎన్నికలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ డా. ఎల్.ఎన్. ఎన్. వెంకటేశ్వరరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి, భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. సుభానుద్దీన్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో ఇటువంటి మాక్ ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఎన్నికల విధానం, ప్రచారం, ఓటింగ్ ప్రక్రియ మరియు ఫలితాల ప్రకటన వంటి అంశాలను ప్రత్యక్షంగా అవగాహన చేసుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వర్తించగా, విద్యార్థులు అభ్యర్థులు మరియు ఓటర్లుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటింగ్ ప్రక్రియను క్రమశిక్షణతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

కొండేటి యాకయ్య మృతికి నివాళి

– కుటుంబానికి అండగా ఉంటానన్న కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు
– పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు
– కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా

ఆగస్టు 01 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్‌కు చెందిన కొండేటి యాకయ్య (80) అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న 3వ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని వేళలా, అన్ని విధాలుగా అండగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు హామీ ఇచ్చారు. ఆయన వెంట 3వ డివిజన్ అధ్యక్షుడు కొండేటి సుధాకర్, నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బెట బాబు, కొండేటి తిలక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ డా. కడియం కావ్య

ఆగస్టు 1 నర్సంపేట వరంగల్:– (ప్రజా కలం ప్రతినిధి) నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిన్న పరమపదించగా, శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య నల్లబెల్లిలోని వారి నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ వైపు ఆ (పల్లి)సర్పంచ్ చూపు?

- సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అంచనాలు లేకుండా బరిలో నిలిచి గెలిచిన సదర్ సర్పంచ్
- అధికార వ్యామోహమా..? లేక అభివృద్ధి పేరుతో రాజకీయ మార్పా..?

ఆగస్టు 1 అయినవోలు:–(ప్రజా కలం ప్రత్యేకం)

ఆ గ్రామ ప్రజలు నమ్మి, టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీ జెండా కింద గెలిపించిన సర్పంచ్ నేడు అధికార పార్టీ వైపు అడుగులు వేస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారంతోనే అభివృద్ధి సాధ్యమనే వాదన వినిపిస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, పార్టీ పట్ల చూపిన నిబద్ధతను గుర్తు చేసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఒక పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజల మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధి, కొద్దికాలానికే అధికార పార్టీకి దగ్గరవుతుండటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనంగా కనిపిస్తోందని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. “అభివృద్ధి కోసం” అనే కారణం చెప్పడం సులభమే. కానీ నిజంగా అభివృద్ధి కోసం అయితే ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కూడా ప్రజాప్రతినిధిపైనే ఉంటుంది. అధికార పార్టీ నాయకులతో తరచూ సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొనడం, పార్టీ మార్పుపై వస్తున్న సంకేతాలు ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తున్నాయి. గ్రామ అభివృద్ధి ఏ ప్రజాప్రతినిధి లక్ష్యమే కావాలి. అయితే అభివృద్ధి పేరుతో రాజకీయ నిబద్ధతను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక పార్టీకి అనుకూలంగా ఉండగా, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఆ తీర్పును పక్కన పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ప్రచారాలపై సంబంధిత సర్పంచ్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. కాబట్టి ఇవి స్థానికంగా వినిపిస్తున్న రాజకీయ ఊహాగానాలు మాత్రమే. వాస్తవ పరిస్థితిపై ఆయనే స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

మంత్రులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

నిర్మల్, ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కడెం ప్రాజెక్టు సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ సాయి కిరణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోదావరి వరదలతో చిక్కుకున్న ప్రయాణికులకు లయన్స్ క్లబ్ అండ

– శ్రీరామ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అన్నవితరణ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఆగస్టు 1 :గోదావరి వరదల ప్రభావంతో భద్రాచలం–కునవరం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోవడంతో వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది లారీలు నిలిచిపోయాయి. దీంతో లారీ డ్రైవర్లు,

క్లీనర్లు, వలస కూలీలు ఆహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారి పరిస్థితిని గుర్తించిన శ్రీరామ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి శని వారం అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారిపై చిక్కుకుపోయిన వందలాది మంది ప్రయాణికులకు భోజనం పంపిణీ చేసి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, సిద్ధా రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రంజిత్, భరత్ కుమార్, ఉప్పాడ రామ్‌ప్రసాద్ రెడ్డి, అబ్బినేని శ్రీనివాస్, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ గంగా ఫిల్లింగ్ స్టేషన్‌కు చెందిన రవి కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ సేవలందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉంటుందని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ అన్నవితరణ కార్యక్రమాన్ని స్థానికులు, ప్రయాణికులు అభినందించారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి: సర్పంచ్ సుగంధ పాటిల్

- తానూర్ మండల కేంద్రంలో ఘనంగా అన్నాభావూ సాఠే జయంతి వేడుకలు

తానూర్, ఆగస్టు 01(ప్రజా కలం): సమాజ శ్రేయస్సు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ – మాధవరావు పటేల్ పిలుపునిచ్చారు, మండల కేంద్రంలో డాక్టర్ అన్నాభావు సాఠే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నాభావు సాఠే జెండాను ఆవిష్కరించారు, అనంతరం గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గౌతమ బుద్ధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హెచ్. పుండలీక్, బిజెపి నాయకులు శివాజీ పటేల్, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, మాజీ సర్పంచులు తాడేవార్ విఠల్, రాములు, నాయకులు భీమ్ పవార్, బండారే సోమనాథ్, గోవింద్ పటేల్, పండరి, పంచాయతీ కార్యదర్శి షఫీ, అన్నాభావూ సాఠే కమిటీ అధ్యక్షుడు చందు వాగ్మారే, ఉపాధ్యక్షుడు సురేష్ బైల్కర్, కోశాధికారి శాయాజీ వాగ్మారే, కమిటీ సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

చదువే విద్యార్థులకు నిజమైన ఆస్తి

- విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 01:(ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ చంద్రుగొండ మండల అధ్యక్షులు పసుపులేటి వీరప్రసాద్ అధ్యక్షతన నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదివే నిజమైన ఆస్తి అని ప్రతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గుగులోత్ పృథ్వి నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయక్, సంపత్,పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్ర,బాలాజీ, సంధ్యారాణి,పాల్గొన్నారు.

కుబీర్ మండలంలో వీవో భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి:

– ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్, ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుబీర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాల నిర్మాణాలు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. పనులు పూర్తి చేసిన వారికి 9 నెలల్లోపు బిల్లులు మంజూరవుతాయని, నిధుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిధుల కొరత ఉందని సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేయగా, మహిళా సంఘాల పేరుతో రుణాలు తీసుకుని అయినా భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.

మండలంలో నెలకొన్న ఇతర సమస్యలపై కూడా సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా, డీఏపీ బస్తాలను రూ.150 నుంచి రూ.200 వరకు అదనంగా విక్రయిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సర్పంచులు మండిపడగా, అధిక ధరలకు అమ్మే దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, ఐరన్ పోల్స్ సమస్యలను పట్టించుకోవడం లేదని, నిగ్వాలో రైతు పంట కాలిపోయినా చర్యలు లేవని, విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా ఎత్తడం లేదని, మాలేగాం సబ్‌స్టేషన్ వచ్చాక కోతలు పెరిగాయని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేయగా, 45 రోజుల్లోగా విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ఏ అవసరమున్నా తెలియజేయాలని, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ విజయ్ కుమార్, ఆత్మ చైర్మన్ వివేకానంద, పీఏసీఎస్ చైర్మన్ గంగా చరణ్, ఏఎంసీ చైర్మన్ కళ్యాణ్, ఆయా శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అమలుపై ప్రభుత్వ సలహాదారు

షబ్బీర్ అలీకి పాత్రికేయుల ఘన సన్మానం

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో ప్రజలకు ఊరట కల్పించిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలిపిన నిజామాబాద్-భైంసా జర్నలిస్టులు

నిర్మల్ , ఆగస్టు 1(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీకి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ నిజామాబాద్, భైంసా ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబీర్ నీ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు షబ్బీర్ అలీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ప్రజలకు ఉపయోగపడే నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం స్పందించడంలో ఆయన చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం విద్యార్థులకు విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ అమలుకు షబ్బీర్ అలీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సయ్యద్ జావేద్ సాహిల్ (రాష్ట్రీయ సహారా, భైంసా), షకీల్ అహ్మద్ (అక్షిత తెలుగు న్యూస్, చీఫ్ బ్యూరో–నిర్మల్), మాజిద్ హుస్సేన్ (రాష్ట్రీయ సహారా, నిజామాబాద్), బాబా ఖాన్ (చీఫ్ ఎడిటర్, నిజామాబాద్ మార్నింగ్ టైమ్స్)తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

సదరం-యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు

సదరం–యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 01(ప్రజా కలం న్యూస్)అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం– యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం– యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం–యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం–యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం– యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా దార్ల కాళిదాస్ బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ను మర్యాద ప్రకృతిని కలిసిన దార్ల కాళిదాస్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01:

మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా, జిల్లా సబ్ జైళ్ల అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దార్ల కాళిదాస్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను మర్యాద పూర్వకంగా కలిశారు 1999 బ్యాచ్‌కు చెందిన జైళ్ల శాఖ అధికారి అయిన ఆయన బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైళ్ల శాఖలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా క్రమశిక్షణ, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ఖైదీల సంక్షేమం, పునరావాస కార్యక్రమాల సమర్థ అమలుకు కృషి చేస్తామని తెలిపారు. జైళ్లలో సానుకూల వాతావరణం నెలకొల్పడంతో పాటు ఖైదీలలో నైపుణ్యాభివృద్ధి, సామాజిక పునరావాసానికి అవసరమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దార్ల కాళిదాస్ గతంలో చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో విధులు నిర్వహించారు. అలాగే చర్లపల్లి కేంద్ర కారాగారం, ఓపెన్ జైలు తదితర జైళ్లలో వివిధ హోదాల్లో పనిచేసి విశేష పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీ శశికాంత్ చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో దార్ల కాళిదాస్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా నర్సింహులు బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సింహులు

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01:

మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సి.పి.ఓ)గా బి. నర్సింహులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గణాంక శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయనకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ జూలై 31న పదవీ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో గణాంక అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి. నర్సింహులను సి.పి.ఓగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రణాళిక, గణాంక విభాగాల పనితీరు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నూతన సి.పి.ఓగా బాధ్యతలు చేపట్టిన నర్సింహులకు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గణాంక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేసి, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

గ్రామీణ రహదారుల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి

- 98 లక్షల నిధులతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

- కుబీర్ లో 62 కోట్లతో రెండు ప్రధాన రహదారుల నిర్మాణం

- ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

నిర్మల్ ఆగస్టు 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) మారుమూల మండలమైన కుభీర్ మండలంలో ప్రధాన రహదారుల నిర్మాణం పై దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం కుభీర్ నుండి దోడర్న తండా 2 పనులకు 98 లక్షల నాన్ గ్రాంట్ ప్లాన్ నిధులతో పనులను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. రహదారి నిర్మాణానికి నిధులు సరిపోవని గ్రామస్తులు తెలియజేయడం తో కోటీ రూపాయల నిధులు మాంజురు చేయనున్నట్లు చెప్పారు... అదే విధంగా భైంసా నుండి నిఘ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 22 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 42 కోట్ల హమ్ నిధులతో సిరిపెల్లి నుండి పల్సి పార్థి కె మీదుగా కుభీర్ వరకు డబుల్ లైన్ రోడ్ వేస్తున్నామన్నారు... టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడం జరిగిందన్నారు...కార్యక్రమం లో ఆర్ అండ్ బి అధికారులు,సీనియర్ నాయకులు బోయిడి విఠల్, వద్నం నాగేష్,రాథోడ్ శంకర్ బిజెపి మండల అధ్యక్షులు యేశాల దత్తాత్రి,సర్పంచ్ లు బిజెపి నాయకులు పాల్గొన్నారు

భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం

నిర్మల్,ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది.ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం, ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలపై కూడా సమగ్ర సమాచారం అందించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణకు శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, సిల్టేషన్ సమస్యలు, నీటి పారుదల నిర్వహణపై మంత్రులకు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపోయినట్లు వివరించారు. దీనివల్ల నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నీటిమట్టం 674–675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పూడిక సమస్యను దశలవారీగా తగ్గించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలి

-108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేనేజర్ కుమార స్వామి



ధర్మారం, ఆగస్టు 01 : (ప్రజా కలం ప్రతినిధి) ఆపదలో ఉన్న క్షత గాత్రులకు సత్వర సేవలు అందించాలని పెద్దపల్లి 108 జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం లోని 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని ఔషధాలను, వైద్య పరికరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో అందుతున్న 108 సేవలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర సంజీవిని 108 అంబులెన్స్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్య క్రమం లో అంబులెన్స్ ఈఎంటి ఆరె సతీష్, పైలట్ మారం రమేష్ లు పాల్గొన్నారు.

వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం

సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తాం - డా.భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్

ఖమ్మం ఆగష్టు 01
(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శనివారం కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది . అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా బుధాన భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు . కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి . లేనియెడల రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని లేవనెత్తి ఖమ్మం ఎంపీ రెడ్డి ని నిలదీస్తాము అన్నారు . రాష్ట్రపతిని స్వయంగా కలిసి ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు. మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు. ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నుంచి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము అని అన్నారు. సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అని తెలిపారు. పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా, విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు . ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్ఞ పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు. ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వా న్ని వెలుగు చాటింది. ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు . ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని . ఇక్కడ 90% గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుందని అన్నారు . 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్ , జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర , తెలంగాణ విఠల్ , ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీనారాయణ , జేఏసీ ఖమ్మం జిల్లా నాయకత్వం , భూదాన బాధితులు , ఆయా ప్రజా సంఘాల నాయకత్వం హాజరైంది .

వెలుగుల దిశగా దశాబ్దాల చీకటి ప్రయాణం

-: గంగిరెద్దుల, రాజాల కుటుంబాల జీవితాల్లో కొత్త అధ్యాయం!

– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో తీరిన దశాబ్దాల నిరీక్షణ.. నేడు విద్యుత్ సరఫరాను ప్రారంభించనున్న తుంబూరు దయాకర్ రెడ్డి

పాలేరు ఆగష్టు 01 (ప్రజా కలం న్యూస్) తరతరాలుగా ఆ ఇళ్లలో రాత్రులంటే చీకట్లతో సావాసమే.. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎందరో పాలకులు వచ్చినా ఆ నిరుపేదల జీవితాల్లో పొద్దు పొడవలేదు! కానీ, వారి దశాబ్దాల చీకటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది.

నేలకొండపల్లి రెండో వార్డు బౌద్ధ స్తూపం సమీపంలో నివసించే సుమారు 30 గంగిరెద్దుల, రాజాల కుటుంబాల ఆవేదనను పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) వినడమే కాకుండా, పట్టుబట్టి పరిష్కరించారు.

మూడు నెలల క్రితం బాధితులు ఇచ్చిన వినతికి తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి విద్యుత్ అధికారులను ఆదేశించి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ప్రతి ఇంటికీ కరెంట్ సౌకర్యాన్ని సమకూర్చారు.

– నేడు విద్యుత్ సరఫరా ప్రారంభం

ఈ రోజు సాయంత్రం (శనివారం) 6:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించనున్నారు.

దశాబ్దాల నాటి తమ చీకటి జీవితాల్లో వెలుగులు నింపి, మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ కుటుంబాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం

- ఆరోగ్యవంతమైన జీవితానికి తొలి పునాది: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు–2026 సందర్భంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారమని అన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం వయస్సుకు తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలోని ప్రతి కుటుంబానికి విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ తల్లిపాలను ప్రోత్సహించేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణలో తల్లిపాలు అత్యంత కీలకమైనవని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. తల్లి పాలు శిశువుకు సరిపోను పట్టిన తర్వాత ఎక్కువగా ఉంటే వృథా చేయకుండా "సుషేనా ఫౌండేషన్, దాత్రి మిల్క్ బ్యాంకు కు డొనేట్ చెయ్యాలని, ఇట్టి తల్లి పాలు తాగించే అవకాశము లేని శిశువులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లకార్డులు, నినాదాలతో సాగిన ర్యాలీలో తల్లులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ గా ఎం.ఎస్ ధోనీ

ఖమ్మం ఆగష్టు 01(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆభరణాల రిటైలర్, బాధ్యతాయుతమైన జ్యువలర్ అయిన మలబార్ గోల్డ్ & డైమండ్స్ భారత క్రికెట్ దిగ్గజం ఎం ఎస్ ధోనీ ని తన బ్రాండ్ అంబాసిడర్ గా నియమించినట్లు ప్రకటించింది. ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం . ఆభరణాలు విక్రయాన్ని మించి బాధ్యతను ప్రతిబింబించే బ్రాండ్ ది రెస్పాన్సిబుల్ జువెలర్ మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ . తన వ్యాపార వ్యవస్థలోని ప్రతి దశలో బాధ్యతాయుత మైన విధానాలను తన కట్టుబాటును మరింత బలోపేతం చేస్తుందన్నారు . ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్ అనేది ఆభరణాల విలువ శ్రేణి అంతట బాధ్యతయుత వ్యాపార పద్ధతుల పట్ల మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధత . ఇది నైతికంగా సేకరించిన ముడిసరుకు . విశ్వాసనీయ నాణ్యత , పారదర్శక ధరలు బాధ్యతయుత తయారీ, కస్టమర్ ఫస్ట్ విధానాల పట్ల బ్రాండ్ దృకదాన్ని ప్రతిబింబిస్తుందన్నారు . భారతదేశంలో అత్యంత క్రీడా ప్రముఖుల్లో ఒకరైనా ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత జట్టును ఐసిసి నిర్వహించే 3 వైట్ బాల్ టోర్నమెంట్ లోను విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్ అన్నారు . ఆయన 1993లో స్థాపించబడినప్పటి నుంచి గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డ్ ఉ డైమండ్ నిర్వహిస్తున్న విలువలకు ప్రతిరూపంగా నిలుస్తున్నారన్నారు . మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ... వినియోగదారులు తాము ఎంచుకునే బ్రాండ్ నుంచి కేవలం అత్యుత్తమ ఉత్పత్తులను మాత్రమే కాదు ప్రతి కోనుగోలులోను పారదర్శకత . ప్రమాణికత మరియు విశ్వాసాన్ని కూడా ఆశిస్తున్నారన్నారు . నైతిక వ్యాపార విధానాలు , నాణ్యత విషయంలో రాజీలేని ప్రమాణాలు వినియోదారులకు ప్రాధాన్యతనిచ్చేది అన్నారు . ఎంఎస్ ధోనీ తన నిజాయితీ క్రమశిక్షణ స్థిరమైన ప్రదర్శన ద్వారా కోట్లాది మంది గౌరవం . విశ్వాసాన్ని సంపాదించారన్నారు . ఆ విలువలు తమ సంస్థ విలువలతో గాఢంగా అనుసంధానమై ఉన్నాయన్నారు . ఆయనను మలబార్ కుటుంబంలోకి ఆహ్వానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు . ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.... నా కెరీర్ మొత్తం మీద నేను ఎప్పుడూ విషయాన్ని నమ్మను విశ్వాసం అనేది మాటలతో కాదు కార్యచరణతో స్థిరమైన కట్టుబాటుతో సంప్రదించాల్సిందే . ఈ బ్రాండ్లో తనను అత్యుత్త ఆకట్టుకున్న అంశం పారదర్శకత , బాధ్యత వినియోదారుల విశ్వాసం పట్ల వారి అంచల నిబద్ధత . పూర్తి విశ్వాసంతో తమ ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించే ఈ ప్రయాణంలో మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ కలిసి పని చేయడానికి నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానన్నారు.

ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి

పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, ఆగస్టు 01(ప్రజాకలం న్యూస్) ఖమ్మం జిల్లాలోని చెరువులు, సరస్సులు, నదీ తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల వద్ద ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పన, అందుబాటు లో ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు లేక్, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనురు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పర్యాటక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడబోమని పేర్కొన్నారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశంచేశారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, టీజీటిడీసీ, సీపీఎస్ఏ ప్రతినిధులు ఎన్. రామకృష్ణ, ప్రవీణ్ కుమార్,స్మిత, హరికృష్ణ,ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐ–క్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలం వద్ద ఉధృతమైన గోదావరి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఉదయం 11 మధ్యాహ్నం 1 గంటల మధ్య 56.10 అడుగులకు నీటిమట్టం చేరి..మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో.. ఉన్నతాధికారులకు పలు సూచనలు

ఖమ్మం ఆగష్టు 01(ప్రజా కలం న్యూస్)

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నది మరింత ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట సమయం దాకా గోదావరి వరద ఉధృతి 56.10 అడుగులుగా, 15,96,899 క్యూసెక్కులుగా, మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న విషయం తెలుసుకుని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా అత్యవసర సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి తాజా పరిస్థితులపై ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. గోదావరి వరద ఉధృతి, సహాయక చర్యల తీరుపై చర్చించి సూచనలు చేశారు. నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున కరకట్టల వెంబడి, లీకేజీలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది ద్వారా నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఏజెన్సీలో రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాల్లో.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా మరియు అత్యవసర సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. నిర్వాసితులకు తాగునీరు,వైద్యం, భోజన వసతి సక్రమంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

బాలాపూర్ టీయూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా రాంబాబు

మహేశ్వరం, ఆగస్టు 01, (ప్రజా కలం)

బాలాపూర్ మండలం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కే.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జయంత్, సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి రాంబాబు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. బాలాపూర్ మండలం నూతన కమిటీ సంయుక్త కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మీడియా మిత్రులకు, అందుకు సహాయ సకారాలు అందించిన జర్నలిస్టులకు, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలు, సలహాల మేరకు మండల కమిటీ సభ్యులతో కలిసి స్థానికంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తానన్నారు.

బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కోసం చెక్కుల పంపిణీ

-మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , చెన్నా రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల్లగూడ మచ్చ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కొరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొని ఆలయాల అభివృద్ధి కోసం 33 చెక్కులను అర్చకులు, ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, అన్ని మతాల పండుగలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బతుకమ్మ, బోనాలు వంటి తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగలను అధికారికంగా నిర్వహించి ప్రపంచానికి తెలంగాణ ప్రత్యేకతను చాటారని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం, కొత్తగా ఏర్పడిన ఆలయాలకు కూడా సహాయం అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఆధ్యాత్మిక రంగానికి విశేష ప్రోత్సాహం అందించారని తెలిపారు. అలాగే రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా, క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. అంతేకాకుండా, బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి నిధుల కోసం కొత్తగా దరఖాస్తు (అర్జీ) చేసుకున్న అర్హులైన వారందరికీ కూడా ఇలాంటి చెక్కులను ప్రభుత్వం త్వరితగతిన అందజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పర్వదిన సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత కలలు నెరవేరాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం

- ప్రతి ఆటో ఒక సందేశం హిందూత్వ చైతన్యమే లక్ష్యం

- అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల మీర్ పేట్ డివిజన్ బిజెపి క్వార్టర్స్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు యువజన నాయకులు రాఘవేందర్ గౌడ్ మన్యం రవీందర్ రెడ్డి మరియు క్లస్టర్ వన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల మధు రూపొందించిన ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం అనే వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు వి.శ్రీకాంత్ నేతృత్వంలో సుమారు 100కు పైగా ఆటోలకు పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో జాతీయ భావన, సాంస్కృతిక విలువలు, హిందూ త్వ చైతన్యం మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. "ప్రతి ఆటో ఒక సందేశం హిందూత్వ చైతన్యమే లక్ష్యం అనే సందేశాన్ని ప్రతి వీధికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆటోలకు ఈ పోస్టర్లను అతికిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ధ్యాసనీ తిరుపతిరెడ్డి ఇందిరావత్ రవి నాయక్, సిద్దాల శ్రీనివాస్,వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తంగి కరుణానిధి,బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ , మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు బీజేవైఎం నాయకులు. ఆటో యూనియన్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ సిద్ధిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ రామచంద్రం వరుసగా రెండోసారి నియామకం.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 01.

భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా అనాజీపూర్ గ్రామానికి చెందిన గజ్వేల్ రామచంద్రం వరుసగా రెండోసారి నియమితులయ్యారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివ, రాయపోల్ మండల అధ్యక్షుడు మంకిడి స్వామిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీజేపీ సిద్ధాంతాలను ప్రతి దళితవాడకు చేరవేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయడంతో పాటు సామాజిక న్యాయం, సమాజ సేవ కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతానికి తన వంతు సేవలను అందిస్తానని గజ్వేల్ రామచంద్రం తెలిపారు.

సింగిల్ పేరెంట్స్ విద్యార్థులకు స్టడీ కిట్ పంపిణీ చేసిన యూత్ ఫర్ సేవ వాలంటీర్ శ్రీకాంత్ మొగిళ్ళ

కందుకూరు, ఆగస్టు 01,(ప్రజా కలం)

కందుకూరు మండలం పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ ముచ్చర్ల జడ్.పి.హెచ్.ఎస్ కందుకూరు గర్ల్స్ హై స్కూల్ లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆర్థికంగా వెనుకబాటులో (బీపీఎల్) ఉన్న సింగిల్ పేరెంట్స్ విద్యార్థులకు యూత్ ఫర్ సేవ వాలంటీర్ శ్రీకాంత్ మొగిళ్ళ వాలంటీర్స్ స్టడీ కిట్ , డిక్షనరీ, బ్యాగులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ గౌడ్ , ఢిల్లీ అనిల్, అవినాష్ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు వినయ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియకు ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు

- అదనపు సమయాన్ని నాణ్యత పెంపునకు వినియోగించాలి
- భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్
- ఎస్ఐఆర్ అమలుపై రంగారెడ్డి జిల్లా అధికారులతో సమీక్ష
- జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం
- అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి ఆగస్టు 10 వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో, లభించిన అదనపు సమయాన్ని పూర్తిగా నాణ్యత పెంపునకు వినియోగించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశానికి హాజరైన భారత ఎన్నికల సంఘం కార్యదర్శికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. సమీక్షా సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంచాయని ప్రశంసించారు. ప్రారంభంలో రాష్ట్ర సగటుతో పోలిస్తే డిజిటైజేషన్ వేగం తక్కువగా ఉండటంతో పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం అదనంగా ఏడు రోజుల గడువు కల్పించిన నేపథ్యంలో, ఇప్పటికే డిజిటైజ్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు, ఫోటోలు, పత్రాల అప్‌లోడ్ తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్ధారించాలని సూచించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యతను ధృవీకరించాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్న చోట వాటినే పోలింగ్ కేంద్రాలుగా వినియోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రైవేట్ భవనాలను ఉపయోగించాలని స్పష్టం చేశారు. మరణించిన, చిరునామా మార్చుకున్న లేదా గుర్తించలేని ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కుటుంబ సభ్యులు, స్థానిక సమాచారం ఆధారంగా పూర్తిస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో వచ్చే అభ్యంతరాలు, నోటీసుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరమైతే అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులను నియమించి పనిభారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఓటర్ల జాబితాలో పేర్లు గుర్తించలేకపోతున్నామని, బీఎల్‌వోలు అందుబాటులో లేరనే ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి వస్తున్నాయని పేర్కొంటూ, అలాంటి సందర్భాల్లో బీఎల్‌వోలు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తూ అవసరమైన దరఖాస్తులు స్వీకరించి ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రంగారెడ్డి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్న తీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే ఉత్సాహంతో మిగిలిన ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేసి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో మొత్తం 3,501 పోలింగ్ కేంద్రాలు, 36,99,743 మంది ఓటర్లు ఉన్నారని, ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 1,056 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. శేరిలింగంపల్లి, ఎల్.బీ.నగర్, రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి పట్టణ నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో మ్యాపింగ్ ప్రక్రియ సవాలుగా మారిందన్నారు. కొన్ని గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో ప్రత్యేక సమన్వయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 63.53 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, గ్రామీణ నియోజకవర్గాల్లో మంచి పురోగతి నమోదవుతుండగా, పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ మ్యాపింగ్, అనామలీస్, డూప్లికేట్, నో మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 10 వరకు గడువు పొడిగించడం జిల్లాకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఈ అదనపు సమయాన్ని పూర్తిగా వినియోగించుకొని ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు.

బీఎల్‌వోలు, బీఎల్ఏలతో కలిసి పెండింగ్ కేసులను సంయుక్తంగా ధృవీకరించి, అవసరమైన చోట ఓటర్లను నేరుగా సంప్రదించి వివరాలు సేకరిస్తామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో ఇప్పటికే విస్తృత సమావేశాలు నిర్వహించి అపోహలను తొలగించామని, మరోసారి ఈఆర్‌వో స్థాయిలో సమావేశాలు నిర్వహించి మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను సాధ్యమైనంత వరకు అదే కమ్యూనిటీల్లో ఏర్పాటు చేసే ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని, ఓటర్లకు మరింత సౌకర్యవంతమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం నుంచి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు నిర్వహించడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నమోదయ్యేలా అత్యున్నత నాణ్యతతో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమీక్ష అనంతరం భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, అదనపు కలెక్టర్ కె. కిరణ్మయితో కలిసి కొంగర, బొంగులూరు, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి ప్రక్రియ నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, జోనల్ కమిషనర్లు, ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే శిశువుకు ఉత్తమ పోషకాహారం: భాస్కర్.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 01.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మీనా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మీనా మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని, అందులో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయని తెలిపారు. "తల్లిపాలు పాపకు అమృతంతో సమానం" అని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారం ప్రారంభించాలని సూచించారు.

డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష వంటివని, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని చెప్పారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గడంతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. డాక్టర్ శాంతంరెడ్డి మాట్లాడుతూ శిశువుకు తరచూ తల్లిపాలు ఇవ్వాలని, తల్లి కూర్చొని కంగారూ పద్ధతిలో పాలివ్వడం మంచిదన్నారు. తల్లిపాలు ఖర్చులేని, సంపూర్ణమైన ఆహారమని, డబ్బా పాల కంటే తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, మాతా శిశు సంరక్షణ కేంద్రం నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, హెడ్ నర్స్ జగదాంబ, వీణ, నర్సింగ్ ఆఫీసర్ మేరీ పుష్ప, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత, నర్సింగ్ ఆఫీసర్లు సరళ, నాగేశ్వరి, జ్యోతి, హరిత, రేణుక, కనుక లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, బాలింతలు, గర్భిణులు, ఆసుపత్రి సిబ్బంది, పారామెడికల్ మరియు శానిటరీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మోర్తాడ్ కేజీబీవీలో విద్యార్థినులకు సీ.పీ.ఆర్ ప్రథమ చికిత్సపై అవగాహన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 01:

అత్యవసర సమయాల్లో ముందస్తు సన్నద్ధత, ప్రాథమిక చికిత్సపై అవగాహన కలిగి ఉండడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆపద మిత్ర తుమ్మల మహేష్ కుమార్ అన్నారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులను, ప్రమాదాలను నిలువరించడం ఎవరికీ సాధ్యం కాదని, కానీ సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే ప్రాణ నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థినులకు పాము కాటుకు గురైనప్పుడు, నీటిలో మునిగినప్పుడు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మరియు తీవ్ర గాయాలైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్‌గా వివరించారు. ముఖ్యంగా గుండెపోటు లేదా శ్వాస ఆగిపోయిన అత్యవసర స్థితిలో సీ.పీ.ఆర్ (CPR)ప్రక్రియ ద్వారా ప్రాణాలను ఎలా నిలబెట్టవచ్చో చేసి చూపించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు రజిత, సుమలత, కల్పన, కళావతి, ప్రియాంక, ప్రియ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మాటలు విడ్డూరం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు

మెదక్ ఆగస్టు 01(ప్రజాకలం ప్రతినిధి)

మెదక్ మండలం రాయిన్‌పల్లి చెరువు కట్టపై మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడం విడ్డురంగా ఉన్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు పేర్కొన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు ఈగరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రాయన్ పల్లి విషయంలో మాట్లాడం విడ్డూరంగా ఉందని హేళన చేశారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాయన్ పల్లి చేరువుకట్ట బ్రిడ్జ్ గుర్తుకు రాలేదా రాయినపల్లి బ్రిడ్జ్ కుంగిపోవడానికి కారణం అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని గుర్తుతెచ్చుకోవాలని అయన అన్నారు. వందల కొద్ది ట్రాక్టర్లతో రాయిన్ పల్లి కాల్వలో బ్రిడ్జ్ పరిసర ప్రాంతాల్లో ఇసుక దోపిడీ చేసిన కారణంగానే ఆ బ్రిడ్జి కుంగిపోవడం జరిగిందని దానికి బాధ్యత వది సంవత్సరాలు పరిపాలనలో ఉన్న పద్మాదేవేందర్ రెడ్డి బాధ్యత వహించాలని

గుర్తు చేశారు. ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ తక్షణవే స్పందించి మంత్రులతో అధికారులతో మాట్లాడి రైతులకు ప్రజలకు ఇబ్బంది కాకుండా 2.31 కోట్ల రూపాయలు మంజూరీకి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని వారన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ స్థాపించిన ఎంఎస్ ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిధులు సమకూరుస్తూ గ్రామాలు పట్టణాల అభివద్ధికి బాటలు వేస్తున్నారనిన్నరు. యువకుడు ప్రజలేనా ప్రాణం అంటూ మెదక్ నియోజకవర్గ అభివద్ధి బాటలో వుండాలని నిరంతరం కషి చేస్తున్నారని ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గ ప్రజలు మీకు తగిన శాస్తి చేస్తారని మండిపడ్డారు. అవినీతికి తావు లేకుండా ప్రజా పాలన కొనసాగించడంలో ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ముందుకు వెళుతున్నరాని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో ఇసుక దోపిడీ, అసైన్డ్ భూములు, నిధులు స్వాహా నియోజకవర్గాన్ని అభివద్ధికి దూరం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఏడుపాయల దేవస్థానం అయితే కాకతీయుల కాలం ఖిల్లా ప్రపంచప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికినిధులు కేటాయించి అభివద్ధికి పట్టం కట్టారని ఈ అభివద్ధి మీ కళ్ళకు కనిపిస్త లేదా అని ప్రశ్నించారు. మెదక్ ప్రాంతని టూరిజం హబ్ గాతీర్చడానికి ఎమ్మెల్యే నిరంతరం కషి చేస్తున్నారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఖబర్దార్ అనవసరంగా ఆణిముత్యం లాంటి యువ ఎమ్మెల్యే మాట్లాడితే ప్రజాక్షేత్రంలో మీరు దోషిగా మారుతారని మిగిలేది ఏమీ ఉండదని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మెదక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి యాదగిరి గౌడ్ తిమ్మా నగర్ సర్పంచ్ యాదగిరి మంబోజి పల్లి సర్పంచ్ మానస రాములు ఖాజీపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులుబుదయ్య సర్పంలు యాదగిరి, చింతల వెంకట్, విజయ్, సాయిబాబా, ఎంఎస్ఎస్ ఓ నాయకులు మధు పటేల్, చింతకింది. మల్లయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ బాస్ హుకుం..!

- జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పోలీస్ యాక్ట్.
- అనుమతి లేని ధర్నాలు, ర్యాలీలు, సభలకు బ్రేక్.
- డీజేలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా.
-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 01 (ప్రజా కలం ప్రతినిధి) :

జిల్లాలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861 అమల్లో ఉంటుందని

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రకటించారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌లు, అధిక శబ్దంతో లౌడ్‌స్పీకర్ల వినియోగం కూడా నిషేధించినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ లేదా ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యకలాపాలపై రాజీపడేది లేదని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా కార్యక్రమం నిర్వహించాలనుకుంటే ముందుగా సంబంధిత పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

వేములవాడలో ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

- ఆటో కార్మికుల సేవలు సమాజానికి ఎనలేనివి.
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.
- ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.
- వేడుకల్లో పాల్గొన్న జిల్లా డీటీఓ, పట్టణ సీఐ వీరప్రసాద్.

వేములవాడ, ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి) :

ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో శనివారం ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, జిల్లా రవాణా అధికారి టడీటీఓఊ శ్రీనివాస్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సమక్షంలో అతిథులతో కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆటో డ్రైవర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలందిస్తున్న ఆటో కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా డీటీఓ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తదనంతరం పట్టణ సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల రాపిడో, ఓలా వంటి యాప్ ఆధారిత రవాణా సేవలు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయం లేక అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జీవనోపాధి కోల్పోయి పలువురు ఆటో డ్రైవర్లు మృతి చెందడం తీవ్ర కలచివేశాయని అన్నారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని చెబుతూ ఆయన కంటతడి పెట్టుకున్నారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తగిన సహాయం, సంక్షేమ చర్యలు అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తునట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, స్థానిక న్యాయవాది సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబీర్,ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ సాబీర్, బొడ్డు లక్ష్మణ్, నాగుల మహేష్, ఆటో యూనియన్ నాయకులు,ఆటో డ్రైవర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 6 వేల జరిమానా

ఒక రోజు ట్రాఫిక్ విధులు నిర్వహించాలంటూ కోర్టు ఆదేశం

మహేశ్వరం, ఆగస్టు 01, (ప్రజా కలం)

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన రాట్లావత్ మల్లేష్ పై మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసారు. అంతరం ఇబ్రహీంపట్నంలోని న్యాయ స్థానం మేజిస్ట్రేట్ సుజాత ముందు అజరుపర్చగా అతనిని విచారించిన అనంతరం రాట్లావత్ మల్లేష్‌కు. 6 వేల రూపాయలు జరిమానా విధించడంతో పాటు ఒక రోజు పాటు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశించించారు. ఈ సందర్భంగా మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు కసరత్తు

-ఎస్ఐఆర్ గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు.
- 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.
-రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి):

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో మొత్తం 549 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటిలో వేములవాడ నియోజకవర్గంలో 262, సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు జిల్లాలో లేవని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ గడువు పొడిగింపు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) గడువును ఎన్నికల సంఘం ఆగస్టు 10 వరకు పొడిగించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ప్రక్రియ వేగంగా సాగుతోందని, ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ 87.42 శాతం పూర్తయిందని వెల్లడించారు.

17న ముసాయిదా జాబితా..

ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని చెప్పారు. వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 15 వరకు కొనసాగి, అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని వివరించారు.

ఫారాలు ఇలా...

ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావొద్దని కలెక్టర్ సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునేవారు ఫారం-6, అదే లేదా ఇతర నియోజకవర్గానికి ఓటును బదిలీ చేసుకోవాలనుకునేవారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులు

స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేస్తామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీఓలు కె.ఎస్.బి. కుమారి, శ్రీధర్ బాబు, పర్యవేక్షకుడు ప్రవీణ్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంధకారంలో అలికేప్ చౌరస్తా

ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

అంబర్పేట్ ఆగస్టు 1(ప్రజాకలం న్యూస్)

అంబర్పేట్ నియోజకవర్గంలోని అలీకేఫ్ చౌరస్తాలో వేలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు వెలగక పోవడంతో అంధకారం అలుముకు న్నది. వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటు అధికారులు గానీ,ప్రజా ప్రతినిధులు గాని ఈ సమస్యపై స్పందించకపోవడం పట్ల స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఈ సమస్యను పరిస్కరించాలని కోరుతూ స్తానిక బస్తీ వాసుడు మహమ్మద్ హమీద్ మార్చి 27 న జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా,స్థానిక కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఉసామ్ముద్దీన్ అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని,అధికారుల నిర్లక్ష్యం వలన అలీ కేఫ్ చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని మహమ్మద్ హుస్సాముద్దీన్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనిచేయాలని ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు పెట్టిన అధికారుల తీరు మారకపోవడం బాధాకరమని,ఛ ఇప్పటికైనా అధికారులు స్పందించి అలీకేప్ చౌరస్తాలో ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని మహమ్మద్ హుస్సాముద్దీన్ కోరారు.

నిరుపేద వీధి వ్యాపారుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం..!

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కన చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేద వీధి వ్యాపారుల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

శనివారం ఉదయం SIIC కాలనీ నుండి రాజీవ్ గాంధీనగర్ వరకు ఉన్న వీధి

వ్యాపార సముదాయాలను జవీజ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తుండగా, వెంటనే జవీజ డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం ఈవిషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి స్థానికంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనీసం రెండు వారాల పాటు కూల్చివేతలను నిలిపివేసి, వీధి వ్యాపారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా కూల్చివేతలను నిలిపివేయించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, ఇస్మాయిల్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీకి పూర్వవైభవం తెస్తాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 01:

నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని సాగునీటి మకుటం శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును శనివారం రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల బృందం విస్తృతంగా సందర్శించింది. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తదితరులు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించి, తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం, ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద ప్రవాహం, భవిష్యత్తులో నీటి లభ్యతపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఎస్సారెస్పీ గేట్లు, కాలువల ఆధునికీకరణకు చేయాల్సిన అత్యవసర మరమ్మత్తుల గురించి నివేదికలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు గుండెకాయ లాంటి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంపూర్ణంగా పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాబోయే పంట కాలానికి అనుగుణంగా, పంటలకు అవసరమైన రీతిలో నీటిని విడుదల చేయడానికి నిరంతర ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, ఈ స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను త్వరలోనే రైతులకు అధికారికంగా అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రాజెక్టు ఈ, ఇతర ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్ కోట్స్ పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 ప్రజా కలం : ప్రస్తుత వర్షా కాలంలో పారిశుద్ధ్య సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు, విధుల నిర్వహణలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే ఉద్దేశ్యంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ శనివారం పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కొట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. వర్షం, ఎండ, చలి వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతర సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం మున్సిపాలిటీకి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశమని తెలిపారు. అలాగే వర్షాకాలంలో విధులు నిర్వహించే కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని రెయిన్ కోట్లు పంపిణీ చేశామన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ప్రశంసనీయమని, వారి భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 ప్రజా కలం : ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదానం ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

అంతకు ముందు పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పేరిట అర్చన చేయించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, జీవితాంతం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, నిరుపేద ప్రజలకు మరింతగా సేవ చేసేలా దేవుడు ఆశీర్వదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై తన అభిమానాన్ని చాటుకున్న కార్యకర్త....

ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు పై తనకున్న అభిమానాన్ని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండి మాసం పేటకు చెందిన కుశలకంటి శంకర్ అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రత్యేకంగా చాటుకున్నారు. శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా తన రక్తంతో శంకర్ ఆయన చిత్ర పటాన్ని ఫోటో ఆల్బమ్ లో చిత్రీకరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రపటాన్ని అందుకున్న ఎమ్మెల్యే శంకర్ ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు.

తిమ్మపూర్‌లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కృషి

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్ విస్తృత తనిఖీలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 01 :

తిమ్మపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పెంచడం, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేందర్‌తో కలసి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. డిజిటల్ తరగతుల పరిశీలన -- విద్యార్థులతో ముఖాముఖి పాఠశాల సందర్శన సందర్భంగా డిజిటల్ తరగతుల ద్వారా బోధన జరుగుతున్న తీరును, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడి,విద్యా సౌకర్యాలు మరియు వారి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజన తనిఖీ -- పరిశుభ్రతపై ఆదేశాలు

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ తనిఖీ చేశారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ప్రాంగణం మరియు వంట పరిసరాల్లో అత్యున్నత స్థాయి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హెడ్‌మాస్టర్ (ఎవీ) గదిలో ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యా ప్రమాణాల పెంపుపై చర్చించారు.

అంగన్‌వాడీ పిల్లలకు నూతన దుస్తుల పంపిణీ అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను, ఆహార ధాన్యాల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా నూతన దుస్తులను అందజేశారు. పసిపిల్లల ఆరోగ్య భద్రతే ప్రధాన ధ్యేయంగా అంగన్‌వాడీ కేంద్రాలలో సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం నిరంతరం కొనసాగాలని సూచించారు.

బాధ్యతతో పనిచేస్తాం -- సర్పంచ్ గ్రామ సమగ్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం పంచాయతీ యంత్రాంగం ఎల్లవేళలా పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని సర్పంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోచంపాడు ఎస్సార్ఎస్పీ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు

ఘన స్వాగతం పలికిన సీపీ సాయి చైతన్య

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 01:

నిజామాబాద్ జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన శనివారం ప్రశాంతంగా, విజయవంతంగా కొనసాగింది. జిల్లాలోని ప్రముఖ పోచంపాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును (SRSP) పరిశీలించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లాకు విచ్చేశారు.

మంత్రులకు మర్యాదపూర్వక స్వాగతం

జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులకు పూల మొక్కలను అందజేసి జిల్లా పోలీస్ శాఖ తరఫున ఆయన ఘన స్వాగతం పలికారు. శాంతిభద్రతలపై చర్చ:ఈ పర్యటన సందర్భంగా జిల్లాలోని ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితిని, మంత్రుల పర్యటన నిమిత్తం పోలీస్ శాఖ చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను సీపీ సాయి చైతన్య మంత్రులకు వివరించారు. భద్రతా అంశాలపై మంత్రులతో ఆయన స్వల్పంగా చర్చించారు. అనంతరం మంత్రుల పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కమిషనర్ వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెరాస పార్టీ మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 ప్రజా కలం : తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ

మండల అధ్యక్షుడు మర్రి బాలయ్య మాట్లాడుతూ... తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తెరస అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో, ఎల్లారెడ్డి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మార్గ దర్శకత్వంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాజుగారి బాబు, జగన్ రెడ్డి, సర్ధార్, గంగారాం, సుంకి గాంధీ, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర గడ్డపై తెలుగు నాటిక సక్సస్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 01:

ప్రఖ్యాత హిందీ సాహిత్యవేత్త, విప్లవ కవి, రచయిత మున్షీ ప్రేమ్‌చంద్ జయంతి సందర్భంగా ముంబైలోని సిద్నహం కళాశాల హాల్లో "ప్రేమ్ ఉత్సవ్ –2026" ఘనంగా ఉత్సవం సాగింది. ప్రేమ్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని, 22కథల ఆధారంగా దేశంలోని 22భారతీయ భాషల్లో నాటికల ప్రదర్శనలు జరిగాయి. ప్రముఖ రంగస్థల దర్శకులు ముజీబ్ ఖాన్

అధ్యక్షతన ఇండియన్ డ్రామా ఎంటర్టైన్మెంట్ అకాడమీ (ఐడియా) ఉత్సవాన్ని నిర్వహించింది. "ఒకే రచయిత, ఒకే దర్శకుడు, ఒకే రంగస్థలం" అనే నినాదంతో, 'భాషలు వేరైనా దేశ ప్రజలు ఒక్కటే' అనే సందేశాన్ని ఈ ఉత్సవం ద్వారా అందించారు. మున్షీ గారి ప్రసిద్ధ కథ "కుసుమ్" ఆధారంగా రూపొందిన తెలుగు నాటిక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ నాటికను ప్రముఖ రచయిత డాక్టర్ అంబాల జనార్దన్ తెలుగులోకి అనువదించి దర్శకత్వమే కాకుండా ఆయన నాటికలో ప్రధాన పాత్రకూడావహించారు. వీరితో కళాకారులైన రమేష్ చౌవల్, రిద్దమ్ రాయ్, పింకీ నిసిలియ లు నటించిన ఘనత ఉంది. తొలి రోజున మరాఠీ, ఒడియా, డోగ్రీ, నేపాలీ, తెలుగు, మణిపురి, కన్నడ, సింధీ, భోజ్‌పురి, మైథిలీ, గుజరాతీ తదితర మొత్తం 11భాషల నాటికలు ప్రదర్శించబడ్డాయి. వీటిలో మన తెలుగు నాటిక "కుసుమ్" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐతే డ్రామాకు ముంబై తెలంగాణ బహుజన ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మరో 11నాటికల ప్రదర్శనల తదుపరి కళాకారులైన జనార్దన్, రమేష్, పింకీ, రిద్దీం లను "ఐడియా" సంస్థచే ప్రశంసా పత్రాలు ఇచ్చి, శాల్వా కప్పి సన్మానించారు. వీటి ద్వారా భారతీయ భాషల ఐక్యతను, సాహిత్య విలువలను యువతకు చేరువ చేసే ప్రయత్నం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

మేడిపల్లి జడ్పీహెచ్ స్ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా అల్పాహార పథకం ప్రారంభం

విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం, హాజరు శాతం పెరుగుతుంది...

ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్

మేడిపల్లి ఆగస్టు 1(ప్రజాకలం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం ఆగస్టు ఒకటి శనివారం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ తమ పాఠశాలలో అల్పాహార పథకం అమలును పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత, పరిశుభ్రత, వడ్డింపు విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీపీఎస్ మేడిపల్లి, కమలానగర్ పాఠశాలల్లో అల్పాహార పథకం అమలును పర్యవేక్షించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందికి కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను విస్తరించి అమలు చేయడం విశేషం. ఈ పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా ప్రగతి మరింత మెరుగుపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ తెలిపారు.

గాగిల్లాపూర్ తాండ--2లో ఘనంగా నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి గాగిల్లాపూర్ తాండ--2లో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ బోనాల మహోత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్ధునోళ్ల సంజీవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల విజయ్ కుమార్, కె. భిక్షపతినాయక్, ఎల్. శ్రీనునాయక్, డి.రాజు నాయక్, డి.నెహ్రూ నాయక్, కె. హనుమంతు నాయక్, ఎల్.ప్రేమ్ సింగ్ నాయక్, టి.శ్రీను నాయక్, కె.ప్రవీణ్ నాయక్, కె.కన్నా నాయక్, ఆర్.కుమార్ నాయక్, కె.స్వామి నాయక్, డి.గణేష్ నాయక్, జె.నరేందర్ నాయక్, కె.మదన్ నాయక్, డి.విజయ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడం లక్ష్యం: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

278 –గాజులరామారం డివిజన్ పెద్దమ్మ నగర్ బస్తీ (1.12 కోట్ల రూపాయలు) అయ్యప్ప కాలనీ (90 లక్షల రూపాయలు) లలో సీసీ రోడ్ల నిర్మాణానికై నిధులు మంజూరైన సందర్భంగా ఆయా బస్తీలు, కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.

ఈసందర్భంగా బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యేకి కాలనీవాసులు గజమాల, దప్పుల దరువుల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్దమ్మ బస్తీలో ఇప్పటికే భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్, వీధి దీపాల వంటి మౌళిక వసతుల సదుపాయాలతో అభివృద్ధి పరిచామని, అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ప్రారంభించి పెద్దమ్మ నగర్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ కళ్యాణ్, జలమండలి డీజిఎం రవినాయక్, మేనేజర్ రమ్య భారతి, పెద్దమ్మ నగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ డి.నవీన్, జనరల్ సెక్రటరీ రమేష్, వైస్ ప్రెసిడెంట్ మనోహర్, కోశాధికారి ఆరిఫ్, పరశురాం, జాయింట్ సెక్రటరీ జీ.శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు గోపాల్, స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, మహిళా నాయకురాల్లు రాధాభాయిలు పాల్గొన్నారు.

ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం

బొమ్మలరామారం ఆగస్టు 1,(ప్రజా కలం)

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయాలని రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం పిలుపు నిచ్చారు శనివారం రోజున బొమ్మలరామారం మండల కేంద్రంలో రైతు సంఘం, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల,కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతున్నారని అన్నారు క్విట్ ఇండియా స్ఫూర్తితో భారత దేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలంలో పిలుపునిచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ఈ పథకం వచ్చిందని అన్నారు.

ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్లకు పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి వివిజి రాంజీ గా మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి కొట్లాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చడం, రైతులకి కనీస మద్దతు ధర లేకుండా చేయడం ఘోరమైన చర్య అని అన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు, కష్టజీవులు, రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దేశెట్టి సత్యనారాయణ, మైలారం లక్ష్మయ్య, హరి, దేవేందర్ రెడ్డి, బేతాళ మైసయ్య,నరసింహ, తుడుం మైసయ్య, నరసింహ, ముక్కార్ల పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే మాటలు విడ్డూరం- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు

మెదక్ ఆగస్టు 01(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ మండలం రాయిన్‌పల్లి చెరువు కట్టపై మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడం విడ్డురంగా ఉన్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు పేర్కొన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు ఈగరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రాయన్ పల్లి విషయంలో మాట్లాడం విడ్డూరంగా ఉందని హేళన చేశారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాయన్ పల్లి చేరువుకట్ట బ్రిడ్జ్ గుర్తుకు రాలేదా రాయినపల్లి బ్రిడ్జ్ కుంగిపోవడానికి కారణం అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని గుర్తుతెచ్చుకోవాలని అయన అన్నారు. వందల కొద్ది ట్రాక్టర్లతో రాయిన్ పల్లి కాల్వలో బ్రిడ్జ్ పరిసర ప్రాంతాల్లో ఇసుక దోపిడీ చేసిన కారణంగానే ఆ బ్రిడ్జి కుంగిపోవడం జరిగిందని దానికి బాధ్యత పది సంవత్సరాలు పరిపాలనలో ఉన్న పద్మాదేవేందర్ రెడ్డి గారి బాధ్యత వహించాలని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ తక్షణమే స్పందించి మంత్రులతో అధికారులతో మాట్లాడి రైతులకు ప్రజలకు ఇబ్బంది కాకుండా 2.31 కోట్ల రూపాయలు మంజూరీకి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని వారన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ స్థాపించిన ఎంఎస్ ఎస్ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిధులు సమకూరుస్తూ గ్రామాలు పట్టణాల అభివద్ధికి బాటలు వేస్తున్నారనిన్నరు. యువకుడు ప్రజలేనా ప్రాణం అంటూ మెదక్ నియోజకవర్గ అభివద్ధి బాటలో వుండాలని నిరంతరం కషి చేస్తున్నారని ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గ ప్రజలు మీకు తగిన శాస్తి చేస్తారని మండిపడ్డారు. అవినీతికి తావు లేకుండా ప్రజా పాలన కొనసాగించడంలో ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ముందుకు వెళుతున్నరాని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో ఇసుక దోపిడీ, అసైన్డ్ భూములు, నిధులు స్వాహా నియోజకవర్గాన్ని అభివద్ధికి దూరం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఏడుపాయల దేవస్థానం అయితే కాకతీయుల కాలం ఖిల్లా ప్రపంచప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికినిధులు కేటాయించి అభివద్ధికి పట్టం కట్టారని ఈ అభివద్ధి మీ కళ్ళకు కనిపిస్త లేదా అని ప్రశ్నించారు. మెదక్ ప్రాంతని టూరిజం హబ్ గాతీర్చడానికి ఎమ్మెల్యే నిరంతరం కషి చేస్తున్నారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఖబర్దార్ అనవసరంగా ఆణిముత్యం లాంటి యువ ఎమ్మెల్యే మాట్లాడితే ప్రజాక్షేత్రంలో మీరు దోషిగా మారుతారని మిగిలేది ఏమీ ఉండదని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మెదక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి యాదగిరి గౌడ్ తిమ్మా నగర్ సర్పంచ్ యాదగిరి మంబోజి పల్లి సర్పంచ్ మానస రాములు ఖాజీపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులుబుదయ్య నర్సింలు యాదగిరి, చింతల వెంకట్, విజయ్, సాయిబాబా, ఎంఎస్ఎస్ ఓ నాయకులు మధు పటేల్, చింతకింది. మల్లయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగస్టు 10 న " జైల్ భరో " కార్యక్రమంలో భాగంగా " జిల్లా కలెక్టరేట్ ముట్టడిని " జయప్రదం చేయండి

-సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు

భువనగిరి పోచంపల్లి ఆగష్టు 1 (ప్రజా కలం) కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జైల్ భరో ' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు పిలుపునిచ్చారు. శనివారం రోజునపోచంపల్లి మండల కేంద్రంలోని జలాల్పూర్,జూలూరు కపాయ పల్లి,పెదరావులపల్లి రామలింగంపల్లి, గౌన్ కొండ అంతమ్మ గూడెం గ్రామాలలో జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని " సదస్సు" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల మధు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (CITU), అఖిల భారత కిసాన్ సభ (AIKS),అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (AIAWU) సంయుక్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న దేశవ్యాప్త నిరసనలను చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు. ప్రధానంగా కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మికుల, కర్షకుల వ్యవసాయ కూలీల జీవనం మీద, వారి హక్కుల మీద దాడి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పరిశ్రమ అధిపతులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచిందని, చట్టాలలో అనేక మార్పులు తెచ్చిందని దీనిని కార్మికులంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసినారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర(MSP) అమలు చేయాలని, రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, విత్తన చట్టాన్ని, విద్యుత్తు సవరణ బిల్లును తక్షణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టం (MGNREGA)ను ఎత్తివేసి తీసుకువచ్చిన విబిజి గ్రామ్ జీ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజువారీ కనీస వేతనంగా రూ.800 చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల లాభాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరంచేసే విధానాలను విరమించుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు భూ పంపిణీ జరపాలని, ఇండ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. దేశ వ్యవసాయాన్ని దెబ్బతీసే విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (FTA) రద్దు చేయాలని, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణ కూడా ప్రభుత్వం విరమించుకోవాలనే డిమాండ్ల సాధనకై నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కలకొండ బాబు, శాపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం

- జిల్లా ఇన్చార్జి బెర్రీ మహేందర్ మాదిగ

-ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి - దుబ్బరామకృష్ణ మాదిగ

భువనగిరి పోచంపల్లి ఆగష్టు 1(ప్రజా కలం)

ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం,కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందన అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి విస్తృత స్థాయి సమావేశాన్నినిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ ఇటికలదేవేందర్ మాదిగా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలగ జిల్లా ఇన్చార్జి బెర్రీ మహేందర్ మాదిగ దుబ్బరామకృష్ణ మాదిగ పాల్గొనీ మాట్లాడుతూ, ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. రాజకీయ చైతన్యాన్ని సృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాల కమిటీలు రద్దు ఐనా సందర్భంగా నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుబంధ విభగాలను సంస్థగతంగా పునరనిర్మాణం చేసుకొని శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్ర స్థాయిలో శ్రమించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాల సాధనకి, పీడిత వర్గాల విముక్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ కార్యాచరన విజయవంతం కోసం నాయకులందరు పనిచేయాలని, నూతన కమిటీలు, అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని బలంగా తయారు కావాలని అందుకు శ్రేణులు గ్రామాలకు తరలాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇన్చార్జి పాముకుంట్ల బసయ్య టౌన్ ఇంచార్జ్ పోతగల శ్రీను కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి కొండమడుగు ఎల్ల స్వామి జూలూరు మాజీ సర్పంచ్ యాకరి నర్సింగరావు గుడి చైర్మన్ నల్ల చిన్న మల్లయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల లింగస్వామి కుక్క స్వామి కరగల్ల కుమార్ చెరుకు వెంకటేష్ కొమ్ము లక్ష్మణ్, కుక్కకుమార్,వంగూరి స్వామి,కొండమడుగు రవి మీసాల గణేష్ పాల్గొన్నారు.

ఒక్కరోజులో 2.20 లక్షల మీసేవ లావాదేవీలు

తొలిసారి రికార్డు స్థాయిలో సేవలు..

దేశంలోనే నెంబర్-1 ఆన్‌లైన్ ప్రభుత్వ వేదికగా మీసేవ

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఆగస్టు 1 (ప్రజా కలం):

ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వ మీసేవ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. శుక్రవారం ఒక్కరోజే 2,20,172 లావాదేవీలు నమోదు కావడం ద్వారా మీసేవ చరిత్రలోనే అత్యధిక కార్యకలాపాలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

డిజిటల్ సేవల్లో కొత్త మైలురాయి

ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకే వేదికపై అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మీసేవను నిరంతరం అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. సేవల విస్తరణ, సాంకేతిక వసతుల మెరుగుదల, ప్రజల్లో డిజిటల్ సేవలపై పెరుగుతున్న విశ్వాసం కారణంగానే ఈ రికార్డు సాధ్యమైందన్నారు.

సగటుతో పోలిస్తే మూడు రెట్లు అధికం

సాధారణంగా ప్రతిరోజూ 70 వేల నుంచి 80 వేల వరకు లావాదేవీలు నమోదవుతుండగా, శుక్రవారం ఒక్కరోజే 2.20 లక్షలకు పైగా లావాదేవీలు జరగడం విశేషమని మంత్రి పేర్కొన్నారు. ఇందులో ఫ్యామిలీ కార్డు దరఖాస్తులు, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు అత్యధికంగా నమోదైన సేవలుగా నిలిచాయని తెలిపారు.

దేశంలోనే నెంబర్-1 ప్రభుత్వ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్

రికార్డు స్థాయిలో ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించడం ద్వారా మీసేవ దేశంలోనే నెంబర్-1 ప్రభుత్వ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌గా నిలిచిందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది తెలంగాణ డిజిటల్ పాలన సామర్థ్యానికి నిదర్శనమన్నారు.

ప్రజల విశ్వాసమే విజయానికి కారణం

మీసేవ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసమే ఈ ఘనతకు కారణమని మంత్రి అన్నారు.

కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను పెంచడం, సాంకేతిక మౌలిక వసతులను బలోపేతం చేయడం వల్ల ఈ మైలురాయి సాధ్యమైందని వివరించారు.

సిబ్బందికి మంత్రి అభినందనలు

రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు, సాంకేతిక బృందాలు, సంబంధిత అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సేవలు

మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్ సేవలు, ప్రభుత్వ యుటిలిటీ బిల్లుల చెల్లింపులు, వివిధ శాఖల సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాలు, డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని సేవలకు సన్నాహాలు

ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ సేవలను మీసేవలో చేర్చడంతో పాటు, ఆధునిక సాంకేతికత వినియోగంతో సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచి అత్యుత్తమ సేవలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

హైడ్రా కృషికి ఫలితం

ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

మారిన చెరువు రూపురేకలు...

ప్రజలకు ఆహ్లాదం పంచేలా హంగులు

నాడు ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు,దుర్గంధం

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కృషికి ఫలితాలు వస్తున్నాయి. ఆక్రమనకు గురవుతున్న చెరువులను వారి చెరనుంచి విడిపించి స్వాధీన చేసుకుని స్థానక ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఉప్పల్ నల్ల చెరువును పునరుద్ధరణ చేశారు.దీనితో వర్షా కాలంలో ఆ చెరువకు కొత్త జలకళ సంతరించుకుందని అధికారులు తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో చెరువు నిండుకుండలా మారిందని వివరించారు.. గతంలోభారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు,దుర్గంధం వెదజల్లే ఈ చెరువును హైడ్రా సుమారు రూ.20 కోట్ల వ్యయంతో సమగ్రంగా అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు.

వరద నీరు చెరువులోకి...మురుగు నీరు బయటికి..

వర్షాలు కురిసినప్పుడు వరద నీరు నేరుగా చెరువులోకి చేరేలా, సాధారణ రోజుల్లో పారే తక్కువ మొత్తంలో ఉన్న మురుగు నీరు బైపాస్ కాలువల ద్వారా బయటకు వెళ్లేలా ప్రణాళికా బద్ధంగా కాలువలను తీర్చిదిద్దారు. నాచారం చెరువుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు నేరుగా రావడానికి రెండు ప్రత్యేక ఇన్లెట్లను అభివృద్ధి చేయడంతో పాటు, ఎగువ ప్రాంతాలు ముంపునకు గురికాకుండా చెరువు నిండిన తర్వాత అదనపు నీరు సాఫీగా మూసీకి చేరేలా పటిష్టమైన ఔట్లెట్‌ను సిద్ధం చేశారు.దీనితో చెరువులో కి రావడమే కాదు వర్షాకాలంలో వచ్చే ముంపుకు చెక్ పెట్టినట్లు హైడ్రా అధికారులు వివరించారు.

ఆహ్లాదకరమైన స్పాట్ గా....

సుమారు 10 ఎకరాలకు పైగా ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రస్తుతం 70 ఎకరాల విస్తీర్ణంలో చెరువును హైడ్రా విస్తరించింది. కేవలం నీటి నిల్వకే పరిమితం కాకుండా నగరవాసులకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదం అందించేలా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, బలమైన మెయిన్ బండ్, పిల్లల కోసం ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, సెడిమెంటేషన్ ట్యాంక్లను ఏర్పాటు చేస్తున్నారు. హైడ్రా తొలిదశలో భాగస్వామ్యం చేసిన ముఖ్యమైన చెరువుల్లో ఇప్పటికే మూడు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రాగా, ఉప్పల్ నల్లచెరువు త్వరలోనే అందుబాటులోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. ఆహ్లాదకరమైన జలాశం వద్ద కుటుంబసమేతంగా గడిపే స్పాట్ గా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

న్యూ బోయిన్ పల్లి యూనియన్ బ్యాంక్ లో

అక్రమ వసూళ్లు

- రూ.150 చెల్లిస్తేనే ఆధార్ ఈ కేవైసీ అప్డేట్

- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కున్న సిబ్బంది..

- రేషన్ ఈ-కేవైసీకి ఆధార్ అప్డేట్ లో తప్పని తిప్పలు..

హైదరాబాద్, జూలై 31 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ సేవల పేరుతో జరిగే ఈ చిన్న చిన్న దోపిడీలే,సామాన్యుడికి పెద్ద భారంగా మారుతున్నాయి.రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు ముగుస్తుండటంతో శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రాలు కిటకిటలాడాయి.ఏ ఆధార్ కేంద్రంలో చూసినా 40 నుంచి 80 మంది దర్శనమిచ్చారు. ఓ వైపు వర్షం జల్లులు పడుతున్నప్పటికీ పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు ఆధార్ కేంద్రాల వద్ద నిరీక్షించి ఆధార్ అప్డేట్ క్యూలైన్లో నుంచుంటున్నారు.మరి కొన్ని చోట్ల ఉదయం నుంచి టోకెన్లు ఇవ్వడంతో మరుసటి రోజుకు వాయిదా వేసుకోవడం గమనార్హం.ఈ క్రమంలో అప్డేట్ పేరుతో న్యూ బోయిన్‌పల్లి యూనియన్ బ్యాంక్ లో ఆధార్ అప్డేట్ సెంటర్ పై అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అన్ని అప్డేట్ కు వచ్చే ప్రజల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆధార అప్డేట్ ఆపరేటర్ రేణుశ్రీ ను రూ.150 ఎందుకు వసూలు చేస్తున్నారు అని ప్రశ్నిస్తే ఇష్టముంటే చేయించుకో,లేకపోతే వెళ్ళు అని దురుసుగా మాట్లాడుతున్నారు. దీంతో ఆధార్ సెంటర్ ఇంచార్జ్ నరేష్ ను ఫోన్లో సంప్రదించగా ఆధార్ అప్డేట్ సెంటర్ లో రూ.150 వసూళ్లు చేస్తున్నారని తెలియజేసిన నరేష్ సైతం అదే వివరణ ఇవ్వడంతో షాక్ గురయ్యారు. రూ.150 ఇస్తేనే పని అవుతుంది,సర్వర్ ఛార్జీలు,పేపర్ ఛార్జీలు అని సమాధానం చెప్పారు. చెల్లిస్తే సరే లేకపోతే వెనక్కి వెళ్లు! సమాధానం ఇచ్చారు. దీంతో ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన పిల్లలు తల్లిదండ్రులు అవాక్కయ్యారు.కొందరు చేసేదేమీ లేక రూ. 150 చెల్లించి అప్డేట్ చేసుకున్నారు.కానీ న్యూ బోయిన్ పల్లి యూనియన్ బ్యాంక్ లో ఉన్న బయోమెట్రిక్ అప్డేట్ రూ.150 వసూలు చేయడం వంద శాతం అక్రమంమం అని స్థానికులు ఆరోపించారు..

రూ.150 ఇస్తేనే పని అవుతుంది..నీకు కావాలా వద్దా?

ప్రభుత్వం నిబంధనలు పాటించాలి..

5-7 ఏళ్ల మధ్య మొదటి బయోమెట్రిక్, 15-17 ఏళ్ల మధ్య మొదటి, రెండో బయోమెట్రిక్, 7-15 ఏళ్ల పిల్లలకు 30 సెప్టెంబర్ 2026 వరకు బయోమెట్రిక్ అప్డేట్ ఉచితం,ఆధార్ నమోదు పూర్తిగా ఉచితం. మరి ఎలాంటి అప్డేట్ కైనా గరిష్టంగా రూ.125 కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ వసూలు చేయకూడదు, ఈ సెంటర్ లో ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసారు.

నిబంధన ఏం చెబుతున్నాయి..

ప్రతి ఆధార్ సెంటర్ లో ఫీజు చెల్లించే లిస్ట్ బోర్డు కనిపించేలా పెట్టాలి.ఇచ్చిన ఫీజుకి కచ్చితంగా రశీదు ఇవ్వాలి. అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ పైన కూడా ఎంత వసూలు చేశారో ప్రింట్ అయి ఉంటుంది. దానికి మించి అడిగితే అది చట్ట రీత్యా నేరం.

ఆధార్ సెంటర్ ను రద్దు చేయాలి..

ఆధార్ సెంటర్ నడపడానికి ప్రభుత్వం మీకు అనుమతి ఇచ్చింది సేవలందించడానికి, అమాయక ప్రజలను దోచుకోవడానికి కాదు! అధిక ఫీజులు వసూలు చేస్తే ఆధార్ సెంటర్ లైసెన్స్ రద్దవ్వడమే కాకుండా చట్టపరంగా జైలు శిక్ష కూడా అమలు చేయాలి. దీనిపై న్యూ బోయిన్‌పల్లి యూనియన్ బ్యాంక్ లో ఆధార్ అప్డేట్ సెంటర్ పై యుఐడిఏఐ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారా లేక ఇదే దోపిడీ కొనసాగు తుందా వేచి చూడాలి...

కల్మషం లేనిది స్నేహ బంధం

ప్రజా కలం ప్రత్యేకం..

-తల్లిదండ్రుల తర్వాత స్నేహితులకే ప్రాధాన్యం.

-మధురమైన జీవితంలో స్నేహబంధం మరుపురానిదని కితాబు.

- మంచి స్నేహితులు ఒక్కరు చాలంటున్న యువత..

- మారుతున్న పరిస్థితుల్లో విలువలు దిగజారుతున్నాయని ఆవేదన..

-నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా "ప్రజాకలం" ప్రత్యేక కథనం...

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అన్నారు.ఓ సినీ గేయ రచయిత.స్నేహం వేదాలు తెలపని సత్యం..శాస్త్రాలు పలకని ఆచారం..కాలాలు చూడని కావ్యం..గ్రహాలు సైతం తిరగని గమ్యం.. పండితులు సైతం చదవని శాస్త్రం..కవులు రాయలేని గ్రంథం..అదో మధురా తిమధురమైన భావం.. స్నేహం అనిర్వచనీయమైనది.. వెలకట్టలేనిది..దేనికీ సరితూగని నిధి..మంచి స్నేహితులు ఉండటం మరింత అదృష్టం..మన వద్ద ఏమీ లేక పోయినా..ఎంతమందికైనా పంచగల వస్తువు స్నేహ మొక్కటే..దాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం..నేడు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా

వలిగొండ ఆగస్టు 1 ప్రజాకలం:

తల్లిదండ్రులు, ఇతర బంధువులను భగవంతుడే ఇస్తాడు.మంచి స్నేహితులను మాత్రం మనమే ఎంచుకోవాలి.కష్టాల్లో సైతం ముందుండి నడిపించేవారే, నిజమైన స్నేహితులనే సామెత మైత్రీ బంధానికి అద్భుతమైన నిర్వచనం.ఆ భావనకు ఎంతోమంది సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నారు.నిష్కల్మషమైన స్నేహబంధాన్ని ఆస్వాదిస్తున్నారు.టెక్నాలజీ పెరిగిపోతున్న తరుణంలో వాట్సాప్,ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,గ్రూపులతో గతానికి భిన్నమైన దగ్గరితనాన్ని చవిచూస్తున్నారు.మాటల్లో చెప్పలేని స్నేహం విలువను తెలియజేయడానికి చరిత్రలో ఓ రోజును కేటాయించారు. ఆగస్టులో వచ్చే తొలి ఆదివా రాన్ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము..ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే పరిచయాలు ఎందరినో స్నేహితులుగా మారుస్తాయి. చెడ్డీ తొడిగి గల్లీలో ఆడుకున్నప్పటి నుంచి స్కూల్కు వెళ్లి చదువు నేర్చుకున్న రోజులు,కాలేజీ చదువులు,ఉద్యోగాలు, ఉద్యమాలు,వ్యాపారాలు.. వివిధ స్థాయిల్లో కలిగే పరిచయా లతో ఎంతో మంది స్నేహితులు అవుతుంటారు. బంధువులు ఎందరున్నా బాధలు,ఆవేదన,సంతోషం స్నేహితులతోనే పంచుకోవడానికి ఇష్టపడు తుంటాం. వారి ఓదార్పు కొండంత బలాన్ని ఇస్తుంది. కొందరు స్నేహితులు జీవితకాలం తోడుంటారు. ఆపదలో మేమున్నామంటూ ముందుకో స్తారు.అయితే చదువుకునే రోజుల్లో దొరికే స్నేహి తులు ఎప్పటికీ నిలుస్తారు.ఎందుకంటే ఎలాంటి వ్యాపార సంబంధాలు లేని స్నేహం అది.అందుకే అది కలకాలం నిలుస్తుంది. స్నేహితుడికి గానీ,వారి కుటుంబ సభ్యులకు గానీ ఏమైనా సమస్య ఎదురైం దంటే చాలు ముందుగా వచ్చేది స్నేహితులే.మేమున్నామనే భరోసా ఇస్తారు.సమస్య నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేస్తారు.ఏదేని పరిస్థితుల్లో స్నేహితుడు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలిచేది కూడా స్నేహితులే.

ధనుంజయ్

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు

స్నేహం గొప్పవరం

ఎవరికైనా స్నేహం అనేది గొప్ప [redacted] కడం మరింత అదృష్టమే..ఈ ప్రపంచంలో ధనిక [redacted] క్కటే. దాన్ని దేనితో పోల్చలేము.వెలకట్టలేము.. [redacted] ఫ్రెండ్ షిప్ కోసం ఏమైనా చేయాలనిపిస్తుంది. [redacted] దాన్ని కాపాడుకోవడమే ముఖ్యం..ఆ ధ్యాస,తపన [redacted] లం పదిలంగా ఉంటుంది.ఏ ఒక్కరు నిర్లక్ష్య [redacted] యం దొరికినప్పుడల్లా స్నేహితులతో కలిసి మాట [redacted]

మిత్రులు లేని జీవితం వెలితే

నవ్య మెడికల్ విద్యార్థి,సూర్యాపేట

స్నేహబంధం ఎంతో విలువైంది. ఇది కుల,మతాలకు అతీతం. హృదయాంతరాల్లోంచి ' పుట్టకొచ్చేదే నిజమైన స్నేహం. పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితుల మంతా ఇప్పటికీ తరచూ కలుసుకుంటాం.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD [redacted] 20 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, I [redacted] i, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -5030 [redacted]
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:pr [redacted]

అంతర్జాతీయ ఫ్రెండ్స్ డే సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీలు

కూకట్ పల్లి, ఆగస్టు 01, ప్రజా కలం ప్రతినిధి:

అంతర్జాతీయ ఫ్రెండ్స్ డే సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో శనివారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్నేహబంధాన్ని చాటుతూ

హోరాహోరీగా పోటీపడ్డారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోటీల్లో నరహరి--నరేష్ జోడీ అద్భుత ఆటతీరుతో విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విష్ణు యాదవ్ --అజయ్ చింతల ద్వితీయ స్థానాన్ని దక్కించుకోగా, సురేందర్ అండ్ టీం తృతీయ బహుమతిని అందుకుంది. చందు--బ్రహ్మరెడ్డి జోడీ చతుర్థ స్థానంలో నిలిచి బహుమతిని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వంతో పాటు స్నేహస్ఫూర్తిని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు.

మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు విజయవంతం చేయాలి

బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం

గ్రామ సర్పంచ్ నవీన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరి మండల కేంద్రంలో ఆదివారం నాడు

జరిగే మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ నవీన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలలో మహిళల బోనాలు ఊరేగింపు ఆటపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు విజయవంతం చేయాలి

గ్రామ ప్రజలకు మంఖిలమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగే మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు విజయవంతం చేయాలని ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో మంఖిలమ్మ బోనాలు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ముదిరాజ్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలలో మహిళల బోనాలు ఊరేగింపు ఆటపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మార్పు చెందకపోతే వ్యవస్థలు ఔట్‌డేట్

వార్తను వార్తలా ప్రచురించే పరిస్థితి లేదు-కేటీఆర్

దేశంలో పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారు....

సోషల్ మీడియాతోనే ప్రభుత్వాల్లో చలనం...

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పు తప్పనిసరి..

హైదరాబాద్,
ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతిది మార్పు చెందాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టం చేశారు. సుందరయ్య పార్క్ లో ఓ ప్రతికా వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన రాజ్యాంగం - ప్రజాస్వామ్యం - పత్రికా స్వేచ్ఛ అంశం పై ఆయన మనసులోని మాటలను వెల్లడించారు. ప్రస్తుత కాలంలో మీడియా సంస్థలన్నీ ఎవరో ఒకరికి వత్తాసు పలికే పరిస్థితి వచ్చిందని, వార్తను వార్తలా నిర్భయంగా రాసే వాతావరణం లేదన్నారు. కేంద్రమంత్రి తనయుడి లైంగిక దాడి ఘటన,లగచర్ల అంశం, హెచ్‌సీయూ భూముల వ్యవహారాన్ని ప్రధాన మీడియా పూర్తి స్థాయిలో కవర్ చేయలేదని వెల్లడించారు. నిజాలు చెప్పే వారిని జైళ్లలో పెడుతున్నారని, ఒక రీట్వీట్ చేసినందుకు

నల్ల బాలు అనే వ్యక్తిని 15 రోజుల పాటు జైలుకు పంపడమే అందుకు నిదర్శనమన్నారు. ప్రగతి భవన్‌లో 152 బెడ్‌రూమ్‌లు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, సినీ ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందంటూ.. ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేశారని, విచారణల్లో అవన్నీ అసత్యాలని తేలిపోయాయని పేర్కొన్నారు.

సోషల్ మీడియా పాత్ర...

సోషల్ మీడియా లేకపోతే ప్రభుత్వాల్లో చలనం వచ్చేది కాదని, అయితే దాంట్లో వచ్చే ఫేక్ న్యూస్‌ను ఫ్యాక్ట్ చెక్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛకు ఎటువంటి పరిమితులు ఉండకూడదని, మారిన పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందకపోతే వ్యవస్థలు ఔట్‌డేట్ అయిపోతాయని స్పష్టం చేశారు. పాలకులు హేట్ స్పీచ్‌లను మానేసిన తర్వాతే హేట్ స్పీచ్ బిల్లు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్ జీ ఓటర్లే కీలక పాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు. సమాజం పట్ల ఎక్కువ కమిట్‌మెంట్‌తో ఉన్న కొత్త తరానికి, యువత ఆందోళనలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు.

సామాజిక న్యాయం-కవిత వాదం

ఈ నెల 6 వ తేదీన సామాజిక న్యాయం సంకల్ప సభ

వేదికైనా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం...

పోస్టర్ విడుదల చేసిన నేతలు...

హైదరాబాద్,
ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి

సామాజిక న్యాయ తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎల్. రూప్ సింగ్ స్పష్టం చేశారు. ఈనెల 6వ తేదీన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా శనివారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ భవన్ లో సభకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఈ సభను ఏర్పాటు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు. .ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఎల్. రూప్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం అందాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక తెలంగాణ కావాలని ఆకాంక్షించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజే, ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేలా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

బీసీలకు రాజకీయ అవకాశం..

రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు, వారిలో ఉన్న చాలా కులాలకు గ్రామ సర్పంచ్ గా అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం లభించేలా పోరాటం చేస్తామని..ఈ సభను తలపెట్టినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సంకల్ప సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్ ఆచారి, నరేశ్ ప్రజాపతి, కోల శ్రీనివాస్, చిలుక ప్రవీణ్, నుహైబ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎల్. రూప్ సింగ్ స్పష్టం చేశారు. ఈనెల 6వ తేదీన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా శనివారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ భవన్ లో సభకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఈ సభను ఏర్పాటు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు. .ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఎల్. రూప్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం అందాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక తెలంగాణ కావాలని ఆకాంక్షించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజే, ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేలా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ అవకాశం.. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు, వారిలో ఉన్న చాలా కులాలకు గ్రామ సర్పంచ్ గా అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం లభించేలా పోరాటం చేస్తామని..ఈ సభను తలపెట్టినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సంకల్ప సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్ ఆచారి, నరేశ్ ప్రజాపతి, కోల శ్రీనివాస్, చిలుక ప్రవీణ్, నుహైబ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ఆషాఢ మాస విశేష పూజలు

గజ్వేల్:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆషాఢ మాస విశేష పూజలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వికాస తరంగిణి సభ్యుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ,శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి "శ్రీరామ హృదయం కలశం" పంపించారని తెలిపారు. ఆ పవిత్ర కలశాన్ని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆలయం వరకు పల్లకిలో శోభాయాత్రగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజలు,భజన కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ

కమిటీ అధ్యక్షుడు టీఎండీ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ఎడెల్లి శ్రీనివాస్,నాయకులు గోలి సంతోష్,అయిత సత్యనారాయణ,మందాల తిరుపతి రెడ్డి, అంజయ్య,గంగ రమేష్,ఆలయ కమిటీ సభ్యులు,వికాస తరంగిణి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నల్లా శ్రీధర్ రావు ఆశయాలు యువతకు స్ఫూర్తి

- కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి

గజ్వేల్:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు యువత నాయకుడిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడిగా సమాజానికి విశేష సేవలు అందించిన నల్లా శ్రీధర్ రావు యువతకు ఆదర్శప్రాయుడని గజ్వేల్ పట్టణ కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి పేర్కొన్నారు. నల్లా శ్రీధర్ రావు

రెండవ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద ఆయన కుటుంబ సభ్యులు,మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ,నల్లా శ్రీధర్ రావు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని కొనియాడారు. రాజకీయాలతో పాటు క్రీడల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. నల్లా శ్రీధర్ రావు లేని లోటు ఎప్పటికీ తీరదని పేర్కొంటూ,ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని రాజకీయాలు, క్రీడలు, సామాజిక సేవా రంగాల్లో ముందుకు సాగి మంచి గుర్తింపు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొనగారి రాజు,ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నక్క రాములు గౌడ్,గుంటుకు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ నల్ల భానుప్రియ, ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా, నంగునూరు సత్యనారాయణ,ఆర్కే శ్రీనివాస్,పరుచూరి రాజు,విట్టల్, సయ్యద్ బాబా,అయిత సత్యనారాయణ,పూజారి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్ ఐఎంఓసీ ప్రాంగణంలోని షాపులు అద్దెకు బహిరంగ వేలం

గజ్వేల్ నియోజకవర్గం:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

జగదేవ్‌పూర్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ (ఐఎంఓసీ) ప్రాంగణంలో ఉన్న క్యాంటీన్,షాపు యూనిట్లను నెలవారీ అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు జగదేవపూర్ తహసీల్దార్

నిర్మల శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వేలానికి ఒక క్యాంటీన్ (కనిష్ట నెలవారీ అద్దె రూ.8,000), రెండు పెద్ద షట్టర్లు (ప్రతి ఒక్కటి రూ.5,000),ఒక చిన్న షట్టర్ (రూ.3,000) అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు ఆగస్టు 3 నుంచి 17వ తేదీ వరకు (పనిదినాల్లో) తహసీల్దార్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా దరఖాస్తులు సమర్పించవచ్చని,గడువు తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆగస్టు 20న తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. కనిష్ట నిర్ణయ ధర కంటే అత్యధిక అద్దె మొత్తాన్ని కోడ్ చేసిన వారికి యూనిట్ల కేటాయింపు హక్కు లభిస్తుందని,ఎంపికైన వారు ఆగస్టు 30లోపు బిడ్డింగ్ మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. గడువులోగా చెల్లించని పక్షంలో వేలం హక్కు రద్దు చేసి తదుపరి అత్యధిక బిడ్డర్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. వేలం నిబంధనల ప్రకారం విజయవంతమైన బిడ్డర్ ఆరు నెలల అద్దెకు సమానమైన అడ్వాన్స్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని,అద్దె ఒప్పందాన్ని ప్రతి సంవత్సరం తప్పనిసరిగా పునరుద్ధరించుకోవాలని మండల రెవెన్యూ అధికారి నిర్మల తెలిపారు. పూర్తి వివరాల కోసం తహసీల్దార్ కార్యాలయం, జగదేవ్‌పూర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఆషాఢ గోరింటాకు సంబరాలు

గజ్వేల్:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు సంబరాలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ అంబాదాస్ మాట్లాడుతూ,ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సౌభాగ్యం,శ్రేయస్సు, సౌఖ్యం, శాంతికి ప్రతీకగా మన పూర్వీకులు ఆచరించిన శుభసంప్రదాయమని తెలిపారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను యువతరం కొనసాగించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ప్రకృతితో మన అనుబంధాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. ప్రకృతి ప్రసాదించిన ప్రతి సంప్రదాయంలో ఆరోగ్యం,ఆనందం,ఆధ్యాత్మికత దాగి ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోరింటాకు సంబరాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో కళకళలాడేలా చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపన్యాసకులు సంతోషి,భవాని,వరలక్ష్మి,ఆస్మా,కల్పనతో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

ఉద్యమంలా మొక్కల పంపిణీ కార్యక్రమం..

హరిత,ఆరోగ్యవంత నగరంగా హైదరాబాద్..
నెక్లెస్ రోడ్‌లోని నర్సరీ మేళా..
మొక్కలు పంచిన డైరెక్టర్ రోహిత్ గోపిడి
టార్గెట్..లక్ష మొక్కల పంపిణీ...

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి

వనమహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యాక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటి అధికారులు తెలిపారు. ఈ ఏడాది గ్రేటర్ లో లక్ష పైచిలుకు మొక్కలు ను పంపిణీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అందులో భాగంగా నెక్లెస్ రోడ్‌లోని నర్సరీ మేళాలో శనివారం ఉచిత మొక్కల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ రోహిత్ గోపిడి మొక్కలను అందించారులు.ఈ సందర్భంగా రోహిత్ గోపిడి మాట్లాడుతూ.. వేగవంతమైన జీవనశైలి, పెరుగుతున్న కాలుష్యం, తగ్గపోతున్న పచ్చదనం, రసాయనాలు కలిసిన ఆహారం కారణంగా అనారోగ్యం తప్పడం లేదన్నారు.ఆరోగ్యంగా జీవించాలంటే ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే ఆహారం తీసుకోవాలని సూచించారు. అందుకోసం ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకమని పేర్కొన్నారు. ఒక వైపు పర్యావరణ పరిరక్షణ, మరోవైపు పచ్చదనం పెరిగితే వాతావరణంలో వచ్చే మార్పులకు చెక్ పెట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే వనమహోత్సవ కార్యక్రమం లక్ష్యమన్నారు. నగర ప్రజలకు ఆధార్ కార్డు చూపిస్తే ప్రతి కుటుంబానికి ఐదు మొక్కలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అందులో మూడు పండ్ల మొక్కలు, రెండు ఔషధ, అలంకరణ మొక్కలు ఉన్నాయని వివరణ ఇచ్చారు.ఈ ఏడాది లక్ష కుటుంబాలకు పంపిణీ చేయాలని హెచ్ఎమ్‌డీఏ అర్బన్ ఫారెస్ట్ విభాగం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. అందులో భాగంగా ఒక్కరోజే 800 కుటుంబాలకు దాదాపు 4,000 మామిడి, ఉసిరి, నిమ్మ, గోరింట, నిమ్మగడ్డి, అకాలిఫా బ్రౌన్, టెకోమా గాడిచౌది, జమ్మి మొక్కలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

కాలుష్యం నియంత్రణ...

నగర ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టి, హైదరాబాద్‌ను హరిత ఆరోగ్యవంతమైన మహానగరంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.పర్యావరణహిత కార్యక్రమాలతో నగరంలో పచ్చదనం పెరగడంతో, కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి, హెచ్ఎమ్‌డీఏ సీపీఆర్ఓ శ్రీకాంత్, సిటీ టెర్రస్ గార్డెన్స్ కో-ఫౌండర్ సరోజ, హార్టికల్చర్ ఆఫీసర్ జ్ఞాన సుందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సౌమ్య, ప్లాంటేషన్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవనోపాధికి క్రాఫ్టిజెన్ శిక్షణా తరగతులు

ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ సౌజన్యంతో మూడు రోజుల శిక్షణ
శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు ఉపాధి

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి

మానసిక వికలాంగులు స్వయం సమృద్ధి సాధించేలా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా క్రాఫ్టిజెన్ ఫౌండేషన్ పనిచేస్తుందని సంస్థ వ్యవస్థాపకురాలు, సీఈఓ మయూరా బాలాసుబ్రమణ్యం స్పష్టం చేశారు. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సార్థక్ సిఎస్ఆర్ ప్రాజెక్టు సౌజన్యంతో జూలై 29 నుంచి 31 వరకు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ శిక్షణలో తెలంగాణలోని 5 జిల్లాలకు చెందిన 15 సంస్థల ప్రతినిధులు, 30 మందికి పైగా స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఒక్యుపేషనల్ థెరపీ సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. తమ పెటలిస్ట్ జీవనోపాధి కార్యక్రమంలో భాగంగా 11 రాష్ట్రంలో ఈ ప్రాజెక్టును సేవలు అందిస్తుందని సంస్థ ప్రతినిధులు వివరించారు..గుళ్లు,కళ్యాణ మంటపాల నుంచి సేకరించిన పూలు, పాత దినపత్రికలు, పునర్వినియోగ వ్యర్థాలతో పర్యావరణహిత ఉత్పత్తులను తయారు చేసే విధానం పై శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. వ్యర్థ పూల నుంచి హోలీ రంగులు, అగరబత్తులు, రంగవల్లి రంగులు, ప్రత్యేకమైన మైనపు ఉత్పత్తుల తయారీలో నైపుణ్యాలను నేర్పించామని స్పష్టం చేశారు..భాగస్వామ్య సంస్థల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించి, చేతివృత్తుల ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.గత 13 ఏళ్లుగా క్రాఫ్టిజెన్ సంస్థ సుమారు 7,000 పైచిలుకు మానసిక వికలాంగులకు, 500 మందికి పైగా చేతివృత్తి కళాకారులకు శిక్షణ ఇచ్చిందని వెల్లడించారు.

ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ రీజినల్ సిఎస్ఆర్ లీడ్ నితిన్ కుమార్ ఎన్ మాట్లాడుతూ.. చెత్తగా పారేసే వ్యర్థాలను పునర్వినియోగం చేస్తూ దివ్యాంగులకు ఉపాధితో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చేలా క్రాఫ్టిజెన్ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసిన ప్రతినిధులు తమ తమ కేంద్రాల్లోని దివ్యాంగులకు శిక్షణ ఇస్తారని, వారికి అవసరమైన పూర్తి సహకారాన్ని క్రాఫ్టిజెన్ అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐ-ఎంఎస్ఎంఈ నిపుణులు శరత్ ముత్యాల, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రవి ముట్టినేని తదితరులు పాల్గొన్నారు.

విజయ్ రెడ్డి మృతదేహానికి కె ఎల్ ఆర్ నివాళి

నాదర్ గుల్ గ్రామంలో కుటుంబ సభ్యులకు పరామర్శ
యువకులు ఆరోగ్య రక్షణపై దృష్టి పెట్టాలని సూచన

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం).

యువత చదువుతోపాటు ఆరోగ్యంపై ఎక్కువ దృష్టి సారించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఇవాళ నాదర్ గుల్ గ్రామానికి చెందిన గడ్డం విజయ్ రెడ్డి కిడ్నీల సమస్యతో అకాల మరణం చెందటంపై కె ఎల్ ఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లెలగూడ డివిజన్ పర్యటనలో ఉన్న లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త విజయ్ రెడ్డి మృతి విషయం తెలుసుకుని నాదర్ గుల్ వైకుంఠధామానికి చేరుకున్నారు. విజయ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను పరామర్శించి ఎల్లవేళ్లలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు కిచ్చెన్న చిన్న వయసులోనే ఆరోగ్యసమస్యతో సమాజానికి, కుటుంబానికి దూరం కావటం పార్టీకి సైతం తీరని లోటని కె ఎల్ ఆర్ కన్నీటి నివాళి అర్పించారు. విజయ్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్, మీర్ పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10 వరకు ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:
జిల్లా కలెక్టర్ కె.హేమావతి
రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం..
ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ నెల 10వ తేదీ వరకు భారత ఎన్నికల సంఘం పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గడువు పొడిగింపును ప్రజలకు విస్తృతంగా తెలియజేసి అర్హులైన ప్రతి ఓటరు

నమోదు, వివరాల సవరణ ప్రక్రియలో భాగస్వామ్యం అయ్యేలా రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలని కోరారు.ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పూర్తైన అనంతరం ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. దానిపై సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి, అక్టోబర్ 16 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 19న భారత ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తుందని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మరణించిన ఓటర్లు, డబుల్ ఎంట్రీలు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 99.75 శాతం ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయిందని పేర్కొన్నారు.అలాగే, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశంపై కూడా సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు అమృతం..

ఆరోగ్యకర జీవితానికి తొలి అడుగు
గజ్వేల్ మాతా--శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభం

గజ్వేల్:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాతా--శిశు సంరక్షణ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా మాతా--శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మీనా ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై

అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మీనా మాట్లాడుతూ, "తల్లిపాలు పసిబిడ్డకు అమృతంతో సమానం" అని పేర్కొన్నారు.తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు.పుట్టినప్పటి నుంచి తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం వైద్యుల సూచనల మేరకు అనుబంధ ఆహారం ప్రారంభించాలని సూచించారు.డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు "శ్రీరామరక్ష" వంటివని పేర్కొన్నారు.తల్లిపాలు శిశువును వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడమే కాకుండా,తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని చెప్పారు. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని వివరించారు.డాక్టర్ శాంతంరెడ్డి మాట్లాడుతూ,పసిబిడ్డకు అవసరాన్ని బట్టి తరచూ తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.తల్లి కూర్చొని,సరైన భంగిమలో (కంగారూ పద్ధతి) బిడ్డకు పాలివ్వడం వల్ల శిశువుకు తగిన పోషణ అందుతుందని చెప్పారు. డబ్బా పాలు తల్లిపాలకు ప్రత్యామ్నాయం కాదని, తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి ఉత్తమమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, మాతా--శిశు సంరక్షణ కేంద్రం నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, హెడ్ నర్స్ జగదాంబ,వీణ,నర్సింగ్ ఆఫీసర్ మేరీ పుష్ప,ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత,నర్సింగ్ ఆఫీసర్లు సరళ,నాగేశ్వరి,జ్యోతి,హరిత,రేణుక, కనకలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, బాలింతలు,గర్భిణులు,ఆస్పత్రి సిబ్బంది, పారామెడికల్,నర్సింగ్,పారిశుద్ధ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు ఘన శ్రీకారం

-ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ కె.హైమావతి
- తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు--2026 సందర్భంగా సిద్దిపేట జిల్లాలో వారం రోజులపాటు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి,ఐఏఎస్ శనివారం అధికారికంగా శ్రీకారం చుట్టారు.జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు.ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ఇతివృత్తంగా "సుస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -- ఫలితాన్నిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయడం" అనే సందేశాన్ని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పుట్టినప్పటి నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని,అనంతరం వయస్సుకు తగిన అనుబంధ పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు.తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించాలని,బాలింతలకు కుటుంబ సభ్యులు అన్ని విధాలా అండగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామ ఆరోగ్య--పారిశుద్ధ్య--పోషణ దినోత్సవాలు (వీహెచ్ఎస్ఎన్‌డీ), గర్భిణులు,బాలింతలు,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కౌన్సెలింగ్,గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు,ఆసుపత్రుల్లో తల్లిపాల ప్రోత్సాహ కార్యక్రమాలు,పోషకాహారంపై చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,జిల్లా పంచాయతీ అధికారి, పోషణ అభియాన్ సిబ్బంది,మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి..
మహిళలను గౌరవించాలి: గజ్వేల్ ఏసీపీ నరసింహులు

-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన,
మహిళల భద్రతపై అవగాహన సెమినార్ల పోస్టర్ ఆవిష్కరణ

గజ్వేల్:01 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని గజ్వేల్ ఏసీపీ నరసింహులు పిలుపునిచ్చారు.అలాగే మహిళలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సమాజమంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనతో పాటు మహిళలపై జరుగుతున్న దాడుల నివారణపై డివిజన్ వ్యాప్తంగా నిర్వహించనున్న అవగాహన సెమినార్ల పోస్టర్‌ను శనివారం ఏసీపీ నరసింహులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు,సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. యువత సత్ప్రవర్తనతో ముందుకు సాగుతూ విద్య,ఉపాధి,సమాజ సేవ వైపు దృష్టి సారించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవ భావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని,వారిపై జరిగే వేధింపులు, దాడులను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐని ఆయన అభినందించారు.ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ,డ్రగ్స్ మహమ్మారి మరియు మహిళలపై పెరుగుతున్న దాడులపై విద్యార్థులు,యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ అవగాహన సెమినార్ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.సమాజంలో సానుకూల మార్పు కోసం ప్రతి విద్యార్థి,యువకుడు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు సందబోయిన ఎల్లయ్య, గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు సుద్దాల వంశీ,కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్, డివిజన్ నాయకురాళ్లు భవ్య,శృతి, నాయకులు ప్రవీణ్,చరణ్‌తో పాటు పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో మాంఖాలమ్మ బోనాలు ఉత్సవాలు

మంఖాలమ్మ బోనాలు ఉత్సవాలకు ప్రజల అందరికీ ఆహ్వానం పలికిన
మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య

మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ మంఖాలమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్ద గూటి ఎట్టయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎట్టయ్య మాట్లాడుతూ మహేశ్వరం లో మంఖాలమ్మ బోనాలు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలలో మహిళల బోనాలు ఊరేగింపు ఆటపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల్లో పిల్లలు పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.